సంపుటం 12 సంచిక 254

రిజిస్టర్ నం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

5—10—1959 హైదరాబాదు సోమవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

4 పేజీలు 7 నయాపైసలు

101025

దేశానికి కావలసినది: డా॥ రాధాకృష్ణ వివరణ

పూనా, అక్టో 4: ఈ నాడు దేశంలో కావలసినది అధిక విజ్ఞత కాదు, అధిక సమైక్యత, సమగ్రత అని ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ పూనా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో నేడు హెచ్చరించారు. అద్భుతమైన శక్తియుక్తులుగల మానవశక్తి మనకున్నది, దాన్ని సక్రమంగా వినియోగించి సమగ్ర సమైక్యదృష్టి అవసరమన్నారు. ప్రజాస్వామ్యంగాని, సమాజవాదంగాని క్రొత్తగాదు మనుషులనుండి వ్యక్తి స్వాతంత్ర్యం, సమాజ స్వాతంత్ర్యం మన్నింపబడ్డాయి. అయితే వ్యక్తి స్వాతంత్ర్యంతో సమాజాన్ని పరిమితం చేయడం మన సంప్రదాయం కాదు అని డా॥ రాధాకృష్ణ అన్నారు.

ఎన్నికల్లో "మౌనప్రచార" పద్ధతి ప్రయోగం

కాన్పూర్, అక్టో 4: కాన్పూర్ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలిచిన శ్రీ జ్ఞానస్వరూప్ భట్నగర్ అనునాతడు కొత్త రకము ప్రచార పద్ధతి ప్రారంభించారు. అది మౌన ప్రచారం- అక్టోబరు 8 నుండి ఆయన మౌనం ప్రారంభించారు- కాన్పూర్ అభివృద్ధి పథకాన్ని ఆయన 11వ తేదీన ప్రకటిస్తారట, అప్పటివరకూ ఆయన మౌనం వహిస్తారు- శ్రీ భట్నగర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు- మా మూలు ప్రచారోపన్యాసాలకన్న యీ మౌన ప్రచారం ఎక్కువ పని చేస్తుందని ఆయన విశ్వసించారు-

బొంబాయి రాష్ట్ర భవిష్యత్తుపై త్వరలోనే నిర్ణయం సాధ్యం

కొమరవెల్లిలో మంచి నీటి రిజర్వాయర్

67 వేల ఖర్చుతో నిర్మాణం: దేవాదాయ శాఖ మంత్రిచే శంకు స్థాపనోత్సవం

(స్వ. వి)

కొమరవెల్లి, అక్టో 4

"అశేష యాత్రికుల సౌకర్యార్థమై ముఖ్యంగా జాతర సందర్భాలలో కలరా – మొదలగు అంటువ్యాధులు సోకకుండా ఉండుటకు ప్రాగునీరు సమకూర్చుట చేయుటకుగాను ప్రభుత్వం 67 వేలతో ఒక మంచినీటి రిజర్వాయర్‌ను కొమరవెల్లిలో నిర్మించదలచినది" అని కొమరవెల్లి శ్రీమల్లికార్జునస్వామి వారి గుడిమైదానంలో నీటి రిజర్వాయర్‌కు శంకుస్థాపనోత్సవంచేస్తూ ఆంధ్రప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ అనగాని భగవంతరావు అన్నారు.

ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యన్. యతిరాజరావు అధ్యక్షత వహించారు.

శ్రీ భగవంతరావు మాట్లాడుతూ ప్రజలు దేవస్థానంలోకి వచ్చే వ్యక్తులకు డబ్బు ఇవ్వరాదన్నారు వారుకూడా తీసుకొనరాదు

ఆంధ్రలో ఇప్పుడు అమలులోఉన్న దేవాదాయ - ధర్మాదాయ చట్టం తెలంగాణ ప్రాంతంలోకూడా ప్రవేశపెట్టబడుతుందనీ అందుకై త్వరలో శాసనసభలో తీసుకొనిరాగల యోచనయున్నదనీ కూడా ఆయన తెలియజేశారు.

దేవస్థాన కమిటీ తరపున ఒక మెమొరాండం మంత్రికి సమర్పించబడినది: అందులో తమ్మడపల్లి నుండి, చేర్యాల నుండి కొమరవెల్లికి రోడ్లు వేయించాలనీ, కొమరవెల్లి నుండి మూడు మైళ్ళ దూరంలో విద్యుచ్ఛక్తి లైను పోవుచున్నది కావున విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించాలనీ కోరబడింది.

మెమొరాండానికి సమాధానము చెబుతూ శ్రీ భగవంతరావు ఇలా అన్నారు.

"జిల్లాలోని రోడ్ల గురించి మీరు జిల్లా కలెక్టరుతో సంప్రదించటము చాలా అవసరం- ఈ విషయం మీరు వారి దృష్టికి తేవటంకూడా అవసరమే- నేను కూడా యీ విషయాలలో తగిన సహాయం చేయగలను."

శ్రీయుతులు గోలా రామలింగం, రాగి పర్వీనులుకూడా ఈ సమావేశంలో ప్రసంగించారు. దేవాదాయ - ధర్మాదాయ శాఖల ప్రధాన అధికారి శ్రీ కియ బక్‌లాల్ వెంట రాగా, మంత్రిగారు తిరిగి హైదరాబాద్ వెళ్ళారు.

1963 నాటికి మొత్తం 14000 పంచాయతీలు

రాష్ట్రంలో ఏర్పడగలవని శ్రీ సి. నరసింహం వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 4

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులచట్టం క్రింద 1963 సంవత్సరాంతానికి రాష్ట్రంలో 14.000 పంచాయతీలు ఏర్పడగలవు. మొత్తం గ్రామాల సంఖ్య 26.400 వీటికి 447 బ్లాకులంటాయని ప్లానింగ్ శాఖ కార్యదర్శి శ్రీ సి. నరసింహం మొన్న విలేకరులకు చెప్పారు

— ...

1961 జనాభా లెక్కలు

22 రోజులలో సేకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 4

1961 జనాభా లెక్కలు 22 రోజులలో- ఫిబ్రవరి 10 నుండి మార్చి 3 వరకూ- సేకరించబడు తాయనీ, చివరి మూడు రోజులలో రివిజన్ పని జరుగుతుందనీ నేడు అధికారికంగా ప్రకటించబడింది

—...

పాత రోగాలన్నిటినీ నిర్మూలించవచ్చు

కాని కొత్త వ్యాధుల విషయం చెప్పలేనని రాష్ట్రపతి

పాట్నా, అక్టోబర్ 4

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ దుమరోన్ నుండి ప్రత్యేక రైలులో నిన్న సాయింత్రం యిక్కడికివచ్చారు- నేడు రామకృష్ణ మఠం వారి ఆశ్రమ కొత్త భవనానికి ప్రారంభోత్సవం చేశారు-

నిన్న దుమరోన్‌లో రాజ ఆసుపత్రి ఎక్సరే ప్లాంటుకు ప్రారంభోత్సవం చేస్తూ వైద్యశాస్త్ర పురోగతి దృష్ట్యా ప్రాచీన పద్ధతులనుండి ఉన్న అనేక రోగాలను త్వరలోనే నిరోధించగలమన్నారు.

అయితే ఆధునిక వాగరికతవలన ఏర్పడిన కొత్త రోగాల విషయం చెప్పలేమన్నారు-

గత 12 సంవత్సరాలుగా భారత దేశం చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించినదన్నారు-

సందర్శకులంటే నిజాం వైముఖ్యం

హైదరాబాద్, అక్టో 4

తనను చూడవచ్చిన వారిని కలుసుకోడానికి హైదరాబాద్ నిజాంస్వస్తి చెప్పారని "వెఫెక్" వార్తాసంస్థ ఒకవార్తను విడుదల చేసింది-

దూర ప్రదేశాలనుండి వచ్చే వారు ఒక సారి నిజాంను చూడాలని కాంక్షించడం సహజం. ప్రసంగంలో కెల్లా ధీకుడని చెప్పబడే నిజాం "మ్యూజియం వస్తువుగా" వారికి తోచించవచ్చు-

వచ్చినవారు" మీ బంగారు నిల్వలు ఎక్కడున్నవి?" అని ప్రశ్నించడం కూడకద్దు-ఈ పరిస్థితి నిజాంకు చికాకు కల్గిస్తున్నది-అందువలన ఆయన ఎవరికీ దర్శన మివ్వరాదని నిర్ణయించుకొన్నారు-

నిజాం యిప్పుడు తన అంతరంగిక వ్యవహారాలకే ఎక్కువ సమయాన్ని వినియోగిస్తున్నారు-

తన బంగారు నిల్వలు హేమముగా ఉన్నవని నిజాం వాటిపై చాలా లాలనంగా పడిఉన్న దుమ్మును చూసి సంతృప్తిపడతారట.అవన్నీ చాల గట్టి పెట్టెలలో దృఢమైన గదులలో భద్రపరచబడినవట.

— —

కృశ్చేవ్ మాస్కో ప్రయాణం

సైబీరియాలోని వ్లాడివాస్టక్ చేరిక

పెకింగ్, అక్టో 4

కమ్యూనిస్టు చైనా దశమ వార్షికోత్సవాలలో పాల్గొనే నిమిత్తం నాల్గు రోజుల క్రితం యిక్కడికి వచ్చిన సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేటి ఉదయం బయలుదేరి మాస్కో వెళ్ళారు-

ఆయనవెంట విదేశాంగ మంత్రి గ్రోమికో ప్రభృతులున్నారు. విమానాశ్రయంలో చైనాకమ్యూనిస్టుపార్టీ అధినేత మావో సేటుంగ్, ప్రధాని చౌఎన్‌లై అధ్యక్షుడు లియుషావోచి వీడ్కోలిచ్చారు-

చైనా నాయకులతో స్నేహపూర్వకంగా సంభాషణలు జరిపారు. విమానాశ్రయంలో వీడ్కోలు ప్రసంగమిస్తూ కృశ్చేవ్ అన్నారు-

కృశ్చేవ్ ఎక్కడికి వెళ్ళేది బయలుదేరేప్పుడు తెలియలేదు చివరకు తూర్పు సైబీరియాలోని వ్లాడివాస్టక్‌కు కృశ్చేవ్ చేరినట్లు మాస్కో నుండి వార్త చేరింది

ఉత్తర సరిహద్దునుగూర్చి చర్చ జరగాల్సిన అవసరం లేదు

"ఇకసర్దుబాట్లకైతే, ముందు చైనాసేనలు మాప్రాంతాల్ని ఖాళీచేసి మాట్లాడాలి"

చౌఎన్‌లైకు నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, అక్టో 4

చైనా ప్రధాని చౌఎన్‌లై ఇటీవలగా వ్రాసిన లేఖకు తిరిగి ప్రధాని శ్రీ నెహ్రూజవాబు పంపుతూ భారతదేశపు ఉత్తర సరిహద్దునుగురించి ఎలాంటి చర్చలు జరపడంగాని అవసరంలేదని స్పష్టపరిచారు. సరిహద్దుల్లోకొద్దిపాటి సర్దుబాట్లకైనప్పటికీ, ముందు చైనావారు భారత స్థావరాల్ని ఖాళీచేసి వెదిరింపులు మానితేనే ఏ చర్చలైనా ఆలోచించవచ్చుననికూడా నెహ్రూ వ్రాశారు.

చైనా ఈనాడు 40 వేల చదరపు మైళ్ళ ప్రదేశం తనదని వాదిస్తున్నది. ఈ ప్రాంతమంతా ఎన్నో దశాబ్దాలుగా, కొన్నిచోట్ల శతాబ్దాలుగా కూడా భారతదేశాంతర్భాగంగా ఉన్నదే- ఒకవేళ సరిహద్దుల్ని గూర్చిన చర్చలేవైనా జరగాల్సిఉంటే సంప్రదాయకంగా, ప్రత్యాతంగా,నిర్దిష్టంగా ఉన్న సరిహద్దు రేఖ ఆధారంగానే జరగాల్సి ఉంటాయని నెహ్రూ తన లేఖలో వివరించారు.

నెహ్రూ లేఖ 12 ముద్రితపుటలు కలది- సెప్టెంబరు 26 న వ్రాసిన యీ లేఖ ఒక ప్రత్యేక వార్తాహరుని ద్వారా నిన్ననే పెకింగ్‌లో అందజేయబడింది- ఇది సెప్టెంబరు 8 న చౌఎన్‌లై వ్రాసిన లేఖకు జవాబు. ఆ లేఖలో చైనా ప్రధాని గూఢంగా సూచించిన అంశాలన్నింటిని ప్రధాని నెహ్రూ మొదటిసారిగా ఇప్పటి లేఖలో ఖండించారు.

సరిహద్దుల్నిగూర్చి ప్రధాని నెహ్రూ చైనా ప్రభుత్వానికి గడచిన డిసెంబరులోను తర్వాత యీయేడాది మార్చిలోను రెండు లేఖలు వ్రాసి ఉన్నాను- అప్పటికి టిబెట్టు సమస్య ఉత్పన్నం కాలేదు. ఇప్పుడిది మూడో లేఖ-

సంప్రదాయసిద్ధంగా వస్తున్న సరిహద్దు రేఖను దాటి భారత సేనలు ఎక్కడా చైనా ప్రాంతంలో ప్రవేశించలేదు, కాని చైనా సేనలు లడక్, లాంగ్జూ (నేఫా) ప్రాంతాల్లో ప్రవేశించాయని నెహ్రూ చౌఎన్‌లై దృష్టికి తెచ్చారు- చైనా యే సరిహద్దుల్ని ఉల్లంఘించి సమస్యను రెచ్చగొట్టిందని నెహ్రూ స్పష్టముగా వ్రాశారు- ఇండియా యెంత నిగ్రహము చూపినా, చైనా వెదిరింపులకు దిగిందనీ, చైనా కావిస్తున్న ప్రకటనలను సత్సంబంధాల కాంక్షతోనే భారత ప్రభుత్వం ప్రచారానికి నిరోధిస్తున్నదనీ నెహ్రూ వ్రాశారు.

ఇండియా ఎన్నడూ తన డిమాండునుఆమోదింపజేయడానికి చైనాపై ఒత్తిడి తేలేదని ప్రజాస్వామ్య దేశంగా భారత ప్రభుత్వం భారతీయుల అభిప్రాయాలను గమనిస్తూనే ఉన్నదని పైగా శాంతియుత పరిష్కారమార్గాన్ని కోరుతున్నదనీ నెహ్రూ పేర్కొన్నారు.

నెహ్రూ తన లేఖలో ఎలాచైనా సరిహద్దు సమస్యనువివరిస్తూ వచ్చిందో వివరించారు.

మక్‌మోహన్ రేఖ స్పష్టమైన సరిహద్దురేఖ అనీ దాన్ని గుర్తిస్తూ చైనా సార్వభౌమాధికారులు,దలైలామాలు సంతకాలు పెట్టారనీ, ఇది వెల్లడని ఇంతకుముందు పేర్కొనడం చైనా అభిప్రాయం వెల్లడించలేదనీ కాబట్టి ఇప్పుడు ప్రత్యేకం సరిహద్దుల్ని గీయవలసిన అవసరంలేదని శ్రీ నెహ్రూ వ్రాశారు. ఇక సంజాబ్, హిమాచల ప్రదేశ్, యు. పి, టిబెటు ప్రాంతాలలో 1954 చైనా - ఇండియా ఒప్పందం ప్రకారం కొన్నమలు సరిహద్దుల్లో స్పష్టపరచబడ్డాయనీ ఆ కనుమలు ఇతర ప్రాంతాలు ఇండియా స్వాధీనంలోనివే అనీ నెహ్రూ వ్రాశారు 1914 లో సిమ్లా సమావేశమందు జరిగిన మక్‌మోహన్ రేఖ స్థిరీకరణ అక్రమమనడాన్ని నెహ్రూ నిరాకరించారు.

సిక్కిం, భూటాన్‌ల సరిహద్దుల్యవహారం చర్చలోకి రాదన్న చైనా ప్రధాని అభిప్రాయాన్ని నెహ్రూ ఖండించారు. సిక్కిం - టిబెటు సరిహద్దు 1890 లో తేల్చబడిఉంది. భూటాన్ సరిహద్దుల్ని గూర్చి చైనా పటాలలోఉన్న పొరబాట్లు తప్పక చర్చకు రావలసినవేనని నెహ్రూ వ్రాశారు.

టిబెటు ప్రాంతాల్ని ఇటీవలగా ఇండియా దురాక్రమణ జరిపిందనీ, ఇండియా విమానాలు చైనా ఆకాశ పరిధిని ఉల్లంఘిస్తున్నాయనీ కూడా చౌఎన్‌లై చేసినఆరోపణల్ని నెహ్రూ నిరాకరించారు.

అస్సాం గవర్నర్‌గా జనరల్ శ్రీ నగేశ్

ఆంధ్ర ప్రదేశ్ నుండి నాల్గవ గవర్నర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 4

మాజీ సర్వసేనాని జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేశ్ అస్సాం గవర్నర్‌గా నియమించబడినారు. ఈయన అక్టోబరు 12 న తన నూతన పదవిని స్వీకరిస్తారు.

అస్సాం గవర్నర్‌గా ఉండిన సయ్యద్ ఫజలాలీ మృతివలన యీ నియామకం జరిగింది-

జనరల్ శ్రీ నగేశ్ 1957 లో సర్వసేనానిగా రిటైరయినారు- ప్రస్తుతం హైదరాబాదులోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్నారు- శ్రీ నగేశ్ యీవేళనే ఢిల్లీనుండి హైదరాబాద్ వెళ్ళారు. తిరిగి ఆయన 8 వ తేదీన ఢిల్లీ వస్తారు.

శ్రీ నగేశ్‌ను గవర్నర్‌గా నియమించడంలో ఆంధ్ర ప్రదేశ్‌నుండి నల్గురు వ్యక్తులు గవర్నర్లుగా ఉంటున్నట్లయింది- ఈ నల్గురిలో ముగ్గురు తెలంగాణవారే.

ఒరిస్సాలో తుఫానువల్ల 21 మంది మరణం

2 వేల పశువులుకూడా నష్టం: సముద్రతీరంలో 500కు టుంబాలకు నిరాశ్రయత

భువనేశ్వర్, అక్టో 4

తుఫానువల్ల సముద్రతీరాన గల ప్రదేశాలలో కట్టడాటానీరు ప్రవేశించి ఒరిస్సాలోని భద్రక సబ్‌డివిజన్‌లో 21 మంది చనిపోయారు, 500 కుటుంబాలు నిరాశ్రయమయ్యాయి.

తుఫాను ఒరిస్సా రాష్ట్రంలో సెప్టెంబర్, 30 అక్టోబరు 1 తేదీలలో విజృంభించింది- ఇందులో 34 మంది కాదు రాలేదు, తరువాత 21 శవాలు దొరికాయి.

బాలాసోర్, జారిపాదలకు ఇప్పుడు ప్రమాదం తప్పింది- బురబలంగ్, సువర్ణరేఖా నదులలో వరదలు తగ్గుతున్నాయి- బురబలంగ్ వరదలవల్ల రోడ్డుకు గండిపడి బాలాసోర్, జారిపాదలమధ్య రాకపోకలు స్తంభించిపోయాయి-

భోగరాయి అను చోటగల తమలపాకు తోటలు సర్వనాశనమయ్యాయి-

ఈ తుఫానుకు 2 వేల పశువులు కూడా నష్టమయ్యాయి. కొన్నిటికే బరాలు ముంపుపాలైన పొలాలలో నీట తేలుతున్నాయి- తుఫాన్ పీడిత ప్రాంతాలలో సహాయశాఖ కార్యక్రమాలను ఒరిస్సా సహాయ మంత్రి శ్రీ నీలమణి రౌత్రే పర్యవేక్షిస్తున్నారు-

జారిపాదలో నీటి పంపింగ్ స్టేషన్‌లోకి వరద నీరు ప్రవేశించి తత్ఫలితంగా మంచినీటి సప్లయి గత 24 గంటలుగా ఆగిపోయింది. ఎన్నో గ్రామాలు కూడా ముంపుపాలయ్యాయి-

బర్ద్వాన్ నగరానికి ప్రమాదం తప్పింది

దామోదర నది వరద మట్టం క్రమంగా తగ్గుదల

బర్ద్వాన్, అక్టో 4

దామోదర నది వరద మట్టం క్రమంగా తగ్గుతున్నందున బర్ద్వాన్ నగరానికి ప్రమాదం తప్పినట్లు యీ రాత్రి ప్రకటించబడింది- ఈ సాయంత్రం దామోదర నదిమట్టం ప్రమాద స్థాయికన్న మూడు అడుగులు తక్కువగా-అంటే 142 అడుగులు-రికార్డయింది-

కట్వా ప్రాంతంలో భాగీరథీనది 3 అడుగులు, అజయనది 8 అడుగులు ప్రమాద స్థాయి మించి పారుతున్నాయి- ఇంకా భాగీరథి మట్టం పెరుగుతున్నది, అజయ వరద ఉగ్రముఖం పట్టింది- అజయ వరదనీరు కట్వానగరంలో ప్రవేశించి కొంత భాగాన్ని జలమయం చేసింది.

మూడు దినాల వర్షాలు, తుఫాను వల్ల 150 గ్రామాలు దెబ్బతిన్నాయి. పంటలు పాడయ్యాయి.

పశ్చిమ బెంగాల్ కార్మికమంత్రి అబ్దుస్ సత్తార్ గత రాత్రియిక్కడికివచ్చి నేడుకట్వాసబ్‌డివిజన్‌లో పర్యటించారు

బర్ద్వాన్ జిల్లా మొత్తంమీద 5 వేల ఇండ్లు కూలిపోయాయి- పశ్చిమ మంగళకోటలోని వాలుగు గ్రామాలు-20 వేల జనాభా- గత వాల్గు దినాలుగా జలమయమై ఎట్టి ప్రవేశార్హత లేకుండా ఉన్నాయి. కట్వాలో 8 వేల మందికిగాను 30 సహాయశాఖ శిబిరాలేర్పాటయ్యాయి. కొన్ని ప్రమాదకరమైనరూట్లలోనున్నటి నుండి రైళ్ళు లిపివేయబడ్డాయి-

బహిరంగసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

మంచి విషయాన్నయినా ప్రజాభిప్రాయ విరుద్ధంగా అమలు పరచడం ప్రజాస్వామ్య లక్షణంకాదని ప్రస్తావన

బొంబాయి, అక్టో 4

ద్విభాషా బొంబాయి రాష్ట్ర భవిష్యత్తును గురించి నిర్ణయం గైకొనే ముందు అన్ని వర్గాల దృక్పథాలకు తగు విలువ ఇవ్వబడుతుందని స్థిమితమైన ప్రశాంత వాతావరణంలో గైకొనవలసిన ఇట్టి నిర్ణయాల పట్ల ప్రజలు ప్రదర్శనలవంటి వాటికి పూనుకొని తొందరపడరాదనీ అయినా ఇట్టి సమస్యలపై నిర్ణయం కూడా నిరాలస్యంగా గైకొనబడాలనీ నేడు ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

చేసాతీలో జరిగిన బహిరంగ సభలో నెహ్రూ ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని గురించి ఏదైనా మాట్లాడకపోరన్న ఆశతో లక్షమంది ప్రజలు వానలో తడుస్తూ కూడా ఉపన్యాసం విన్నారు- నెహ్రూ యీ ప్రస్తావన తేగానే హర్షధ్వనులు మిన్నంటాయి.

త్వరలోనే సంతృప్తికరమైన పరిష్కారం యీ విషయంలో లభించగలదని శ్రీ నెహ్రూ ఆశాభావం వ్యక్తపరిచారు- బొంబాయి రాష్ట్ర భవిష్యత్తు ఎలా మారినా బొంబాయి నగరం మాత్రం ఒక చిన్న పాటి భారతదేశమనిపించగలంతగా ఇప్పటి రీతినే అన్ని తరహాల వారికి నివాసం వహించగలదని నెహ్రూ అన్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సమయంలో తాను ద్విభాషా బొంబాయి రాష్ట్రమే మంచిదని తలపోశానని ఇప్పటికీ ఆ అభిప్రాయం మారాల్సిన అవసరం కనిపించలేదనీ శ్రీ నెహ్రూ ప్రస్తావించారు- ప్రజాస్వామ్యంలోని నిజమైనవిషయాన్ని కూడా ప్రజలపై బలవంతానగుద్దరాదు కనుక ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని ప్రజలు ఒప్పకపోయినా కొనసాగించాలన్న సిద్ధాంతమేమీ లేదనికూడా నెహ్రూ ప్రకటించారు- తగిన సమయం వచ్చినప్పుడు బొంబాయి సమస్య చర్చించాలనే భావించాను. ముఖ్యమంత్రి చ్యవన్ కొన్నాళ్ళు అనారోగ్యంవల్ల చర్చలకు రాలేదు- నెల రోజులక్రితం ఆయన ఢిల్లీ వచ్చారు- పంత్, మురార్జీ, ధేబర్, చ్యవన్‌లు నన్ను కలిసిమాట్లాడారు. నిర్ణయానికిరాలేదు అయినా ప్రతికూల అంశా నిర్ణయము అయినట్లుశీర్షికలుపెట్టాయి- అదితప్పు తర్వాత యీ సమస్య కాంగ్రెస కార్యవర్గం చర్చించింది- వివిధ వర్గములను ఆలోచించి నివేదిక సమర్పించాల్సిందిగా కాంగ్రెసు అధ్యక్షురాలు కోరగా ఉపసంఘం ఏర్పాటైంది- ఇంకా అనివేదిక తయారు కావాలి అని శ్రీ నెహ్రూ వివరించారు-

ప్రధాని విరాళం

బొంబాయిరాష్ట్రంలో వరదపీడిత ప్రాంతాల ప్రజల సహాయార్థము ప్రధాని సహాయశాఖ నిధి నుండి శ్రీ నెహ్రూ 30 వేలు విరాళం: బొంబాయి ముఖ్యమంత్రికి అందజేశారు-

నిన్న రాజభవన్‌లో ప్రధాని నెహ్రూను కలిసి శ్రీ మతి కల్పనా పాయ్ అను యువతి- టీచరుగా పని చేస్తున్నది- తన తల్లియావత్తు జీతములోను పొదుపు చేసి దాచిన మొత్తంగా పదివేల రూపాయలను ప్రధాని సహాయశాఖ నిధికై విరాళంగా సమర్పించింది.

డా॥ మత్తయ్‌తో సంప్రదింపు

ప్రధాని నెహ్రూ యీవేళ డా॥ జాన్ మత్తయ్‌ని కలిసి కాసేపు పరామర్శించారు- డా॥ మత్తయ్ "ఆశలేమి"కి గాను పరేల్‌లోని కాశా మెమోరియల్ ఆసుపత్రిలో జులై 9 నుండి చికిత్సపొందుతున్నారు-

శ్రీ ఎస్. ఎం. జోషితో చర్చలు

ప్రధాని శ్రీ నెహ్రూ యీవేళ రాజభవన్‌లో పి-ఎస్-పి నాయకుడు సంయుక్త మహారాష్ట్ర సమితిప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్-ఎం- జోషితో కూడా మాట్లాడారు- బొంబాయి రాష్ట్ర భవిష్యత్తు, రక్షణశాఖ ఉద్యోగుల ఫెడరేషన్ సమస్యలు చర్చకు వచ్చాయి- శ్రీ జోషి ఆ ఫెడరేషన్ అధ్యక్షుడు కూడాను.

(4 వ పేజీ చూడుడు)

రాజస్థాన్ విశ్వవిద్యాలయం గౌరవపట్టాలు

జయపూర్, అక్టో 4

నేడు రాజస్థాన్ విశ్వవిద్యాలయం కోటా మహారాజు మహారావు భీం సింగ్‌జీకి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారికి, శ్రీ జి. డి. బిర్లాకు డాక్టరేట్ లాస్ గౌరవ పట్టాల్ని ప్రదానం చేసింది. శ్రీ కృష్ణమాచారిమాత్రం ఆర్థికాస్వస్థతవల్ల హాజరుకాలేదు-

రాజస్థాన్ గవర్నర్, వైస్ ఛాన్సలర్ అగు శ్రీ గురుముఖ నిహాల్ సింగ్ అధ్యక్షత వహించారు-

విశ్వాంతరాళంలో సోవియట్ శాస్త్రీయ కేంద్రం

కాస్మిక్ రాకెట్ ద్వారా విజయవంతంగా విడుదల

మాస్కో, అక్టో 4

విశ్వాంతరాళంలోని అనేక శాస్త్రీయ విషయాల్ని పరిశోధించే నిమిత్తం శాస్త్రీయ సాంకేతిక పరికరాలతో, వాతావరణాన్ని కంట్రోలుచేయగల యంత్రంతో 613 పౌన్ల బరువుగల అంతర్గోళ శాస్త్రీయకేంద్రాన్ని సోవియట్ రష్యా యీవేళ వదిలింది.

కాస్మిక్ రాకెట్ కొనకు ఏర్పాటు చేసి వదలబడిన యీ అంతర్గోళ కేంద్రం చంద్రుడినుండి 6250 మైళ్లదూరములోఉండి చంద్రుడిచుట్టూ తిరుగుతుంటుంది ఈ పరిభ్రమణంలో అది భూమి వాతావరణపరిధిలోకివస్తుంది. ఈ అంతర్గోళ శాస్త్రీయ కేంద్రాన్ని- దాని పరిభ్రమణ మార్గంలో-ఐరోపా, ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియాలలో చూడవచ్చునట.

ప్రథమ స్పుత్నిక్ వార్షికోత్సవ సందర్భంగా నేడు విడుదల చేయబడిన యీ శాస్త్రీయ కేంద్రం నాల్గుదినాలు చంద్రుని చుట్టుతిరిగి 40 శాతం చంద్రమండల ఉపరితలాన్ని ఫొటో తీసి భూమికి చేర్చగలదట- అది భూవాతావరణంలోకి వచ్చిన వెంటనే ఇటువంటి కేంద్రాన్ని త్వరలో రష్యా పంపుతుందని మాస్కో ఖగోళ కేంద్రం డైరెక్టర్ విక్టర్ బిరికిన్ అన్నాడు.

ప్రొఫెసర్ వ్లాడిమిర్ డాల్గొనరోవ్ నేడు మాస్కో రేడియోమండియీ కొత్త రాకెట్‌పై ప్రసంగిస్తూ మరో రోజులోనో 86 గంటల్లోనో రాకెటు పరిభ్రమణ మార్గం తెలిపిపోతుందన్నాడు. ఈ రాకెటులో పంపిన శాస్త్రీయ కేంద్రం మూడో స్పుత్నిక్‌కన్న ఎక్కువసేపు విశ్వాంతరాళంలో ఉండుటదని ఆయన అన్నాడు.

వాతావరణ భూమికి ఉపగ్రహంగా మారుతుంది.

ఈ కేంద్రంనుండి రోజుకు రెండు నుండి నాల్గు గంటలపాటు శాస్త్రీయ సమాచారం భూమికి అందజేయబడుతుంది. అందుకు వీలైన రెండు రేడియో ట్రాన్స్‌మిటర్లు (సౌరశ్యాటరీలతో) అందులో ఏర్పాటయ్యాయి. ఈ కేంద్రాన్ని భూమిమీదనుండే కంట్రోలు చేస్తారు.

చంద్రమండలానికే ఇటువంటి కేంద్రాన్ని త్వరలో రష్యా పంపుతుందని మాస్కో ఖగోళ కేంద్రం డైరెక్టర్ విక్టర్ బిరికిన్ అన్నాడు.

చైనా దురాక్రమణకు కారణం

దలైలామాకు భారతదేశములో ఆశ్రయ మివ్వడమేనని శ్రీ ఎ. కె. గోపాలన్ సూచన

గౌహతి, అక్టోబర్ 4

దలైలామాకు భారత దేశం ఆశ్రయ మిచ్చిన తరువాతనే ఇండియా- చైనాల మధ్య వైషమ్యాలు పెరిగినవని లోకసభలోని కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు-

నిన్న సాయింత్రం యిక్కడ విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉభయ దేశాల విభేదాల్ని పరిష్కరించడం చాల అవసరమని అన్నారు. పరస్పర చర్చలద్వారా యీసమస్యను పరిష్కరించాలనీ, ఉభయ దేశాల సరిహద్దు సమస్య పరిష్కారంలో తొలి చర్యగా దలైలామా కార్యకలాపాల్ని అదుపులో పెట్టాలనీ ఆయన

రాష్ట్రపతి ఉత్తరబిహార్ పర్యటన రద్దు

తుఫాను కారణంగా

పాట్నా, అక్టోబరు 4

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ తుఫాను వాతావరణంవల్ల, రాకపోకల సౌకర్యాలు సరిగాలేనందున తన ఉత్తర బిహార్ పర్యటనను రద్దుచేసుకున్నారు- ఆయన 7 వ తేదీవరకు పాట్నాలోనే ఉండి ప్రత్యేక రైలులో 8 వ తేదీన వారణాసి వెళ్తారు.

ఈ సాయింత్రం ఆయన ఇక్కడ రామకృష్ణమిషన్ ఆశ్రమ ప్రారంభోత్సవం జరపాల్సి ఉంది కాని ఆ ప్రాంతమంతా జలమయమైనందున 6 వ తేదీకి కార్యక్రమం వాయిదా పడింది.

మార్కెటింగ్ కూపన్లు మరు కొన్నట్లయితే

ఉత్తమమైన క్లీనింగ్‌తోబాటు అరోజే

సర్వీస్+డిస్కౌంట్

మీకు లభిస్తాయి

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

పచ్చ అణా, అర్ధణా నాణెముల ఉపసంహరణ

హైదరాబాద్ అక్టో 4

నికెల్-ఇత్తడి మిశ్రమంతో తయారయిన అణా, అర్ధణా, నాణెములు- 1 1-1960 నుంచి ఉపసంహరించ బడతాయి. ఆ తేదీనుంచి వాటికి చట్ట పరమైన చెలామణి వుండదు అయితే, అవి 30-6-1960 వరకూ దిగువ చోట్ల స్వీకరించబడతాయి. ఇండియా రిజర్వు బ్యాంక్ అన్ని కార్యాలయాలలోను, ప్రభుత్వ వ్యవహారం చూస్తున్న ఇండియా రిజర్వుబ్యాంకు, ఏజన్సీ బ్యాంకులన్నిటిలోను, ప్రభుత్వ ట్రెజరీలు, సబ్-ట్రెజరీలన్నిటిలోను, ప్రజలు ప్రభుత్వ బాకీలను చెల్లించటానికి, మరకాలకు మాటాడటానికి వాటిని వాడుకోవచ్చు. ఆ తరువాత 1960 జూన్ 30 వరకూ అవి బాకీల చెల్లింపు విషయంలో మాత్రమే రైల్వే, తపాలా కార్యాలయాలన్నిటిలో మాకూడా వుచ్చుకోబడతాయి. ఆ పైన మళ్ళీ ప్రకటన చేసే వరకూ 30-6 1960 తరువాత కూడా బొంబాయి, కలకత్తా, మద్రాసు, కాన్పూరు, న్యూఢిల్లీ, బెంగుళూరు, నాగపూరులలో గల ఇండియా రిజర్వు బ్యాంకు ఇన్యూ శాఖ కార్యాలయాలన్నిటిలో మాకూడా యీ నాణెములు తీసుకోబడతాయి.

ఈ విషయాన్ని తెల్పే ప్రకటన 15-6-1959 తేదీగల ఇండియా అసాధారణ గజట్‌లో ప్రకటించబడింది

ఇందులో భయపడవలసిన దేమీ లేదు. అయితే తమ దగ్గరగల నికెల్-ఇత్తడి మిశ్రమంతో తయారైన పసుపు పచ్చరంగు- 1 అణా, అర్ధణా, నాణెములను వీలయినంత త్వరలో మార్చేసుకోడం మంచిది ఆ ఖరికి 1959 కేలండరు సంవత్సరం సమాప్తమయేలోగా మార్చుకోవాలి. ఆ తరువాతకూడ వాటి మారకానికి సౌకర్యాలున్నా పైన పేర్కొన్న ఒక పద్ధతి ప్రకారమే మారకం జరగాలి.

బూడిద వర్ణపు కపోనికిల్ నాణెములవిషయంలో యిటువంటి మార్పు యేమీ లేదు.

పూర్వ విషయాలు:- పై నాణెముల ఉపసంహరణ అణా, పైసా సీరీస్ పాత నాణెముల ఉపసంహరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రెండవ చర్య. దీనితో దొంగ నాణెముల తయారీకి సులువుగా అవకాశమిచ్చే నికెలు- ఇత్తడి మిశ్రమం నాణెములన్నీ చలామణి మంచి తొలగింపబడుతాయి- అలాగని ప్రజలకు యిబ్బంది వుండదు. ఎందువల్లనంటే బూడిద వర్ణపు కపోనికిల్ 2 అణాలు, 1 అణా, అర్ధణా నాణెములు, కంచు సింగిల్ పీస్ నాణెముల విషయంలో యేమీ మార్పు వుండదు అలాగే రూపాయ, అర్ధ రూపాయ, పావలా నాణెముల విషయంలో కూడా యేమీ మార్పు వుండదు.

శ్రీమతి సరస్వతి దీక్ష

నాలేరు, అక్టో 3

అనుపత్రిలో బలవంతంగా ఆహారం పెట్టడంవల్ల తన నిరాహారదీక్షను విరమించిన నాలేరు రైల్వేస్టేషన్ గుమస్తా శ్రీమతి ఎన్- సరస్వతి తన ఏడేండ్ల సర్వీసు దృష్ట్యా తన ఉద్యోగాన్ని నిలబెట్టేయమని కోరుతూ అక్టోబర్ 1 ఉదయం మళ్లీ నిరాహారదీక్షను ప్రారంభించినది-

నేటి రాత్రి

బుక్షింగ్ బహదూర్ వారి

టిప్పు సుల్తాన్

నా. నైరాజ్, అనితగుహ, సురేష్, కృష్ణకుమారి, రూప్‌మాల, మాతవనటి, జీత్‌బాల.

దర్శకత్వం: జగ్‌దీశ్ గౌతం సంగీతం: ఎస్. డి. బాటిష్.

ప్యాలెస్

హైదరాబాద్.

నేడు ఆటలు: 8-30, 6-30, 9-30 గం॥ ప్యాలెస్‌లో అక్టోబర్ 5 నుండి 8 వరకు ప్రతిరోజుసా॥ 3-30 గం॥ మ్యాటినీలు-

మనోహర్

సికింద్రాబాద్.

నేడు ఆటలు: 6.30, 9 30 గం॥

మరియు లక్ష్మి - వరంగల్.

త్వరలో: లిబర్టీ- నాందేడ్.

హాన్స్ పిక్చర్స్ విడుదల

వివిధ ప్రదేశాలలో 'గాంధీ జయంతి'

న్యూఢిల్లీ, అక్టో 4

మొన్న అక్టోబర్ 2న వివిధ దేశాలలోని భారత రాయబారి కార్యాలయాలలో గాంధీ జయంతి వైభవంగా జరుపుకోబడినట్లు యిక్కడికి సమాచారం అందింది.

లండన్‌లోని భారత హైకమీషనర్ కార్యాలయంవద్ద లండన్ భారతీయులంతా చేరి యీ ఉత్సవాన్ని జరుపుకొన్నారు. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రారంభోత్సవం చేశారు- ఆమె హిందీలో ప్రసంగిస్తూ గాంధీజీ బోధనల్ని వివరించారు

వాషింగ్టన్‌లో భజనలు, కీర్తనలతో ఉత్సవం ప్రారంభమైనది భారతఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ అక్కడ చేరిన 200 మంది భారతీయులనుద్దేశించి హిందీలో ప్రసంగించారు-

మాస్కోలో మొదటిసారిగా కొన్ని పత్రికలుకూడా గాంధీజయంతిని జరుపుకొన్నవి. భారత రాయబారి శ్రీ కె-పి ఎస్- మీనన్ ప్రసంగించారు. ప్రొ॥ రంగనాథన్ గీత, గాంధీజీ బోధనల్ని గురించి ప్రసంగించారు-

అదే విధంగా యితర దేశాల రాజధానులలోకూడ గాంధీజయంతి ఉత్సవాలు జరిగినవి-

హైద్రాబాద్‌లో

భారత దేశంలోని వివిధ ప్రాంతాలతోబాటు హైదరాబాద్‌లోని వివిధ సంస్థలు గాంధీజయంతి ఉత్సవాన్ని జరుపుకొన్నవి. (నిన్నటే చాలా వివరాలు యివ్వబడినవి, మరికొన్ని యిక్కడ యివ్వబడుతున్నవి.)

మహిళా నవజీవన మండలి

సూతయజ్ఞంలో మహిళానవజీవన మండలిలో ఉత్సవాలు ప్రారంభమైనవి శ్రీమతి జ్ఞానకుమారి పాండాఅధ్యక్షత వహిస్తూ సత్య, అహింస, నిర్భయతఅనే గాంధీజీ బోధనల్ని వివరించారు-

అమెకు మండలి అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలాగాంధ్, కార్యదర్శిని శ్రీమతి సీతాయుద్ధవీర్ స్వాగతమిచ్చారు-

నవజీవన విద్యాలయ బాలికల వినోద ప్రదర్శనం జరిగింది. సీతాయుద్ధవీర్ వందన సమర్పణం చేసినది-

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం

సుల్తాన్‌బజారులోని శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో గాంధీ జయంతి వైభవంగా జరిగింది. రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతవహించారు. స్వామీ రామానందతీర్థ, (ఎం-పి). శ్రీ గోపాలరావు ఎర్రోటే ఎం-ఎల్-ఏ, శ్రీ కొమరగిరి నారాయణరావు, శ్రీ రామకృష్ణధూత్ ప్రభృతులు ప్రసంగించారు శ్రీ జి-వి సుబ్బారావు పర్యోదయ పాత్ర ప్రాధాన్యమును వివరించారు-

విక్టరీ ప్లే గ్రౌండ్‌లో

వి-పి-జి క్లబ్ యాజమాన్యంలో విక్టరీ ప్లే గ్రౌండ్‌లో గాంధీ జయంతి ఉత్సవాలు జరిగినవి. మేయర్ రోషనలీఖాన్ అధ్యక్షత వహించారు. అటల పోటీలు జరిగినవి క్లబ్ కార్యదర్శి శ్రీ ఆర్- ఎస్- ఎల్లారావు అతిథులకు స్వాగతం చెప్పారు. మేయర్ పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు-

వాంపల్లి ప్రభుత్వ బాలికల మాధ్యమిక పాఠశాల

శుక్రవారం ఉదయము బాలికల పాఠశాలలలో గాంధి జయంతి ఉత్సవం జరుపబడింది. ఈ సమావేశమునకు విఖ్యాత దేశభక్తులు, మహాత్ముని సహచరులు అయిన శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులు అధ్యక్షత వహించారు. ప్రభాతఫేరి తరువాత మహాత్ముని పటము పుష్పమాలాలంకృతముచేయబడ్డది. విద్యార్థినులు రాట్నము మీద నూలు వడికారు శ్రీ కొమ్మవరపు సుబ్బారావు ఈ జయంతియొక్క ప్రాధాన్యమును వివరించారు. అధ్యక్షులు ఖాదీయొక్క లాభము, మహాత్ముని జీవితము, స్త్రీలు, బాలబాలికల విధులను గురించి ఒక గంటసేపు ఉపన్యసించారు విద్యార్థినులు మహాత్మునికి ప్రియమయినపాటలను పాడారు. ప్రధానోపాధ్యాయిని వందనములతో సభ ముగిసింది-

హిందీప్రచార సభ

హనుమాన్ టేకిడీలోని థియోసాఫికల్ సొసైటీ హాలులో హిందీవారోత్సవముల రెండవరోజు కార్యక్రమములో గాంధీ జయంతి జరుపబడింది కుమారి టి- సుందరమ్మ ప్రార్థన తరువాత హిందీ ప్రచారక విద్యాలయ ప్రధానాచార్యులు శ్రీ భాస్కరచంద్ర అప్టే స్వాగతము పలికిరి.

తరువాత శ్రీగోపాలరావుఎర్రోటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, పూజ్య బాపూజీగారిని వర్ణిస్తూ కొన్ని పద్యములు పాడిరి. ప్రియతులు భూపతి సత్యయ్య, వి.గణేశ్, ఆర్. పోచయ్య ఎన్. వల్లయ్య, అలీపాష, సోమలింగం ప్రసంగించారు.

తరువాత సభ కార్యదర్శి ఎన్ ఎల్లయ్య గారి అభినందనములతో సభ ముగిసింది.

వివిధ గ్రామాలలో

పాత మొగర

మహబూబ్‌నగరంజిల్లా పాతమొగరలో 2-10 1959 న విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు ప్రభాతఫేరీ జయ ప్రదముగా జరిపిరి. తరువాత పోస్టాఫీసుపైనను శ్రీ వాడి గ్రంథాలయ ముపైనను, పాఠశాలపైనను విజయ పతాకములు ఎగురవేయబడెను. తరువాత బాలురకు పోస్టుమాస్టరు సీతాఫలములు పోలీసు పటేలు మిఠాయిలు పంచిపెట్టిరి

మధ్యాహ్నము హరిజన వాడలో సంఘసేవను విద్యార్థులు గ్రామాధికారులు, ప్రజలు కలసి చేసిరి.

రాత్రి బహిరంగసభ పాఠశాలలో జరుపబడెను శ్రీ బచ్చిరెడ్డి, వెంకటరెడ్డి మొదలగువారలు గాంధీ జయంతిని గురించి ఉపన్యసించిరి.

రంగారెడ్డిగూడ

మహాత్ముని జన్మదినోత్సవ సందర్భమున రంగారెడ్డిగూడ గ్రామమున ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల- స్థానిక సంఘ సభ్యుల సమక్షంలో పాఠశాల ఆవరణమున అచటి ప్రధానోపాధ్యాయుడు చేత పతాకావిష్కరణము జరుపబడెను.

యువజనసంఘ కార్యాలయావరణమునందు పర్‌పంచ్ శ్రీ జె. జగన్నాథరెడ్డి పతాకమును యెగురవేసిరి- శ్రీ పదాలపరెడ్డి శ్రీ సోమిశ్రీ శ్రీ యె లింగయ్య సహోపాధ్యాయులు, తదితరులు ఉపన్యసించిరి- ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాత్ముని జన్మదినోత్సవమును అతి వైభవముగా జరిపిరి.

సూత యజ్ఞము, శ్రమదానము, మరియు ఆటల పోటీలు బర్ఫీ బాలురకు మిఠాయి పంచిపెట్టిరి.

మేడ్చల్

మేడ్చల్ లో గాంధీజయంతి మొన్నటిరోజున వైభవోపేతంగా జరిగింది- ఉదయం ప్రభుత్వ బేసిక్ శిక్షణాలయము, సీనియర్ బేసిక్ స్కూల్, బాలికల ఘాధ్యమిక పాఠశాలా విద్యార్థి విద్యార్థినులు ప్రభాతఫేరీలు నిర్వహించిన తరువాత టవున్ మునిసిపాలిటీ కార్యాలయములో మునిసిపల్ చైర్మన్ శ్రీ డి. శ్రీనివాసులు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభలో బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్ శ్రీ రాధాకిష్ణ, విద్యాసమితి అధ్యక్షులు శ్రీ వె. లింగయ్య, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కె- భాస్కరరావు శ్రీమతి సుదర్శనం కృష్ణయ్య, శ్రీ పి-వి.ఎ శాస్త్రి పెద్దలు మహాత్ముని జీవిత విశేషములు నిర్మాణ కార్యక్రమములను గురించి ప్రసంగించారు. జయంతి సందర్భంలో 17 గురు సభ్యులు గల పిల్లల సంఘేమ సంఘం బేసిక్ శిక్షణాలయ మండలి ఉపాధ్యాయులు శ్రీ కె- రాధాకృష్ణమూర్తి అధ్యక్షతనుయేర్పడినట్లుగ ముగిసినవి చైర్మన్ ప్రకటించారు. సూతయజ్ఞంతో కార్యక్రమం పూర్తి అయింది. ప్రభుత్వోపాధ్యాయ ప్రాథమిక శిక్షణా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ వి- వి- రామకృష్ణారావు జాతీయ పతాకారోహణచేసి, తమ ప్రసంగంలో గాంధీజీ అళించిన రామరాజ్య స్థాపన లక్ష్యము నెరవేరుటకు ప్రాథమికపాఠశాలలు ఉపాధ్యాయులే ప్రధానంగా దోహదమివ్వగలరని ఉద్బోధించారు. అనంతరం బేసిక్ స్కూలింగు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, శ్రీ ఎస్ వి-రామాచారి, శ్రీ కె:ఆర్: మూర్తి నాయకత్వాన గ్రామములో పారిశుధ్య కార్యక్రమము, హరిజనవాడలో శ్రమదానం నిర్వహించారు- మధ్యాహ్నము బాలికల మాధ్యమిక పాఠశాలలో జరిగిన కమ్యూనిటీ విందులో స్థానిక తహశీల్‌దార్ శ్రీ కె ఎం. మహమ్మద్దీన్, బి డి ఓ. మునిసిపల్ చైర్మన్ ప్రముఖులు హాజరయ్యారు- సాయంకాలం కమిటి ఉన్నత పాఠశాలలో అటలపోటీలు, "బాలానంద," కార్యక్రమాలు జరిగాయి- మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి శకుంతలాఖాయి బహుమతి ప్రదానంకావించారు.

.....

శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి ఆరోగ్యం

అలహాబాద్, అక్టోబర్ 4

నిన్న యిక్కడగు డెపోటుకురికియైన కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీలాల్ బహద్దర్ శాస్త్రికి యీవేళ స్వస్థత సమకూరింది. రాత్రి బాగా నిద్రపట్టింది.

ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్లు ఒక ప్రకటనలో ఆయన కోలుకొంటున్నారనీ, ఆందోళన పడవలసిన అవసరం లేదనీ పేర్కొన్నారు.

శ్రీ శాస్త్రి నిన్న అనుపత్రిలో చేర్చారు.

రాష్ట్ర వార్తలు

వరంగల్

శ్రీ ఎం. ఎస్. రాజలింగం, [ఎం. ఎల్- ఏ.] ఒక ప్రకటనలో కాంగ్రెసు నాయకత్వం యింకా ప్రజలకు మంచి చేసే పరిస్థితిలో ఉన్నదని అన్నారు. దేశమంతటిలోనూ వరంగల్ జిల్లా పరిస్థితి కూడ అలాగేఉన్నదనీ, అందువలన వరంగల్ లోని రాజకీయ కార్యకర్తలు కాంగ్రెసు సంస్థను బలపర్చాలనీ ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసుభిన్నవాదులంతాడెమోక్రాటిక్ పార్టీలో చేరడానికి అంగీకరించలేదనీ, శ్రీ కల్లూరి చంద్రమౌళి గోపాలరావు ఎర్రోటే సముచితమైన నిర్ణయం గైకొని పంస్థనుండీ వైదొలగలేదనీ ఆయన పేర్కొన్నారు.

కరీంనగరం

గంగాధర బ్లాక్ అడ్‌హాక్ పంచాయతీ సమితి సర్వ సభ్య సమావేశము అక్టోబర్ 1 న జరిగింది జిల్లా ఉద్యోగులు ప్రజలుచాలమందిపాల్గొన్నారు. కలక్టర్ శ్రీ సూర్యారావు అధికార వికేంద్రీకరణతో ప్రజల బాధ్యతలు పెరుగుతాయన్నారు. గ్రామ ప్రజలు విద్యాభ్యాసం చేసి తన పాత్రను నిర్వహించడానికి సిద్ధపడాలన్నారు-

జిల్లావ్యవసాయాధికారి శ్రీ రామచంద్రారెడ్డి కూడ ప్రసంగించారు-

జోగిపేట

చింతకుంట కాజ్వేపై మంజీరనది వరదనీరు ప్రవహిస్తుండటంవలన జోగిపేట - ఘనపురం రోడ్డులోని రాకపోకలకు సెప్టెంబర్ 30 వ తేదీనుండే అవరోధం ఏర్పడింది-

సిర్పూర్

సిర్పూర్ లోని సిర్‌సిల్కు ఫ్యాక్టరీలో కాటు జరిగి 8 రోజులయింది. కొందరు కార్మికులకు వర్కింగ్ డే అయిన ఆదివారం రోజున కార్మికులెవ్వరూ రాకపోవడం ఫ్యాక్టరీ చట్టానికి విరుద్ధమని ఫ్యాక్టరీ చీఫ్ ఇన్స్పెక్టర్ కూడ ధృవపరిచినందున సమ్మె అక్రమమని మేనేజిమెంటు వర్గాలు పేర్కొంటున్నవి- కార్మికులు కనీస శిక్షణకు బద్ధులై ఉంటామని ప్రకటించినట్లే లాకౌటు తొలగిస్తామన్నారు-

మేనేజిమెంటు కార్మిక వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నదని ఐ- ఎన్- టి- యు- సి- తెలంగాణ శాఖ అధ్యక్షుడు శ్రీ సి- సంజీవరెడ్డి ప్రకటించారు- ఈ అంశాన్ని పారిశ్రామిక ట్రిబ్యునల్ పరిష్కారానికి నివేదించాలన్నారు-

నిజామాబాద్

పూలు పారిశ్రామిక సహకార సంఘ తృతీయ సర్వ సభ్య సమావేశములో శ్రీ వి- వల్లప్ప అధ్యక్షుడుగా, ఇ- బలప్ప ఉపాధ్యక్షుడుగా, బి- హనుమాండ్లు కార్యదర్శిగా, జి- వెంకయ్య కోశాధికారిగా, ఏడుగురు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడ్డారు-

నిజామాబాద్‌లో రఘునాథ సంస్కృతపాఠశాలకు భవనాన్ని నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి- మునిసిపాలిటీ స్థలాన్ని యిస్తుండటవిరాళాల సేకరణ జరుగుతుంది-

జిల్లావైద్యసంఘ కార్యదర్శి శ్రీ ముక్కా అయోధ్యారాం గుప్త అధ్యక్షతలో సంస్కృత సమావేశం జరిగినప్పుడు సంస్కృత విశ్వవిద్యాలయానికి విరాళమివ్వమని నిజాను కోరుతూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

హిందూపురం

ఎన్నికల సందర్భంగా విషతుల్యమయిన హిందూపురం వాతావరణం చక్కబడింది- వివిధ వర్గాల మధ్య రాజీ కుదిరింది- గాయపడినవారంతా ఆసుపత్రినుండి విడుదలచేయబడినారు-

విశాఖపట్నం

చిట్టివలస జ్యూట్ మిల్స్‌లోని 550 మంది బదిలీ కార్మికులు, 78 మంది శాశ్వత కార్మికులు తమ డిమాండ్లను మేనేజిమెంటు వినినందుకు నిరసనగా అక్టోబర్ 1 నుండి సమ్మెచేస్తున్నారు- బదిలీ కార్మికుల్ని నిఖర పరచాలనీ, బోనసు యివ్వాలనీ వారు కోరుతున్నారు.

తిరుమలై

చిత్తూరుజిల్లా తిరుమలై గ్రామంపై తిరుపతి దేవస్థానంవారి కంట్రోలు లేకుండా దాన్ని ప్రత్యేక పంచాయతీగా రూపొందించాలని కోరుతూ శ్రీ టి- వి- ఎస్- రామన్ మొన్న నిరాహార దీక్ష ప్రారంభించారు.

విజయవాడ

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ గతరాత్రి యిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యానికి విలువకట్టే ఏ దేశమూ తన సహోద్దులకు ప్రమాదంవాటిల్లడాన్ని సహించలేదన్నారు- చైనా దురాక్రమణ వైఖరి చాల ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించిందన్నారు- చైనా పరిణామాన్ని ముందే ఆమోదించివారా అలా చేయకం శోచనీయ మన్నారు-

విజయవాడ ఎలక్ట్రిసిటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ గజపతిరావు వాయుడుపై గల భార్యహత్యారోపం విచారణలో మొదటి ప్రాసిక్యూషన్ సాక్షి కుమారి ఉమామహేశ్వరి సాక్ష్యం తీసుకోవాలని విజయవాడ పట్టణ రెండో తరగతి మేజిస్ట్రేటునిర్ణయించారు-

ఏలూరు

ఒక కాంగ్రెసు వాది, అతనిబంధువుల్ని తీవ్రంగా కొట్టి గాయపరచినందుకు యిటీవల జరిగిన ఏలూరు మున్సిపల్ ఎన్నికలలో గెల్చిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు ముగ్గురు, మరొక కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు, మరొక ముగ్గురను పోలీసులు అరెస్టుచేసి జామీనుపై విడుదల చేశారు- గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు-

అంగవైకల్యం కలవారికి తగు ఉద్యోగాలు

హైదరాబాద్, అక్టో 4

దేశంలో అంధులు, చెవిటివారు, మూగవారువగైరా అంగవైకల్యం కలవారి నిమిత్తం నెలకొల్పిన విద్యాసంస్థలలో శిక్షణపూర్తిచేసినవారికి తగిన ఉద్యోగాలలో ఉత్తమంగా నియమించటమేలాగ అన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలించింది. వివిధ సర్వీసులు, శాఖలలో నియామకం జరిగేటప్పుడు వీరి నియామకం వల్ల సామర్థ్యానికి తీవ్రమైన ఆటంకం కలుగని సందర్భాలలో, అవసరమైతే సాధారణ నిబంధనలలో 12[బి][ఎ] నిబంధనను కొంతసవరించి, ధారాళంగా అన్వయించి వీరికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. సర్వీసు లేక శాఖలో ఉద్యోగాలు ఖాళీ అనపుడు, ఉద్యోగ నియామకం చేసేవారు ఆ విషయాన్ని అంధ బధిర మూగ వగైరాల అవసరాలను చూసేసంస్థలకు, పునరావాస, ఉద్యోగ ప్రాంతీయ డైరెక్టరుకు కూడా తెలియ జేయాలి

అంధ బధిర వగైరాల అవసరాలను చూసే సంస్థలుకూడా అంధులు, బధిరులు వగైరా పేర్లను వారికి తగిన ఉద్యోగాలనిమిత్తం ఉద్యోగసాధక కేంద్రాలలో రిజిస్టరు చేయించటం మంచిది

సాధారణంగా యిటువంటి అంగవైకల్యులు చేయదగిన పనులు ఇవి: అంధులు:- నేత బొమ్మల తయారీ, బుట్టలల్లికం, నవారునేత పేముపని, నూలువడకటం, చేతిపంపు ఆపరేటర్లు, బధిరులు.- టైప్ ఫిట్టింగు, ఎలక్ట్రికల్ సేవన్, వైర్ మెన్, వడ్రంగం, కమ్మరం, పోత, తగరం, రాగిపని బొమ్మలు తయారీ. మూగవారు:- పేముపని, కోళ్ళ పెంపకం, గాజుల తయారీ, తేనెటీగల పెంపకం, పాడి పరిశ్రమ, బుక్ బైండింగు, కంపోజింగు, తోలుపని, కుట్టుపని, కటింగు.

విరిగిన ఎముకలు అతికే కొత్తమందు

సిన్‌సినాటి, అక్టో 4

విరిగిపోయిన ఎముకలను 48 గంటలలో అతికే ప్లాస్టిక్ ఎముక తయారుచేసే ఇక్కడి విలియం ఎస్. మెడెల్ కంపెనీ అనే ఔషధాలసంస్థ కనిపెట్టింది. "ఒస్టామర్" అనే తయారు పదార్థాన్ని నవంబరులో పర్జన్లకు పరీక్షలు చేయగలగుతామని ఆ ఫార్మాస్యూటికల్ కంపెనీవారు అంటున్నారు. విరిగిపోయిన కొన్ని రకాల ఎముకలను ఆ ప్లాస్టిక్ పదార్థం "ఒస్టామర్" అతికివేయగలదు త్వరగా గట్టిపడే ఆ పదార్థం మూలంగా విరిగిపోయిన ఎముకలు 48 గంటలలో మామూలుగా పనిచేస్తవి-

అంతేకాకుండా ఎముక విరిగినరోగి 1. 2 రోజులలో మామూలుగా నడవ వీలవుతుంది. రోజులు గడిచిన కొద్దీ అసలు ఎముక ఆ పదార్థంతో కలిసిపోయి అతుకు కనబడకుండాచేస్తుంది.

కోళ్ళ తెగుళ్ళకు కొత్తమందు

బర్లేరియా దేశపు రసాయనిక పరిశోధనా సంస్థకు చెందిన టి కస్కోవ్ కోళ్ళకు వచ్చే తెగుళ్ళకు ఒక కొత్త మందును కనిపెట్టారు. "టెవాటెక్" అనే యీ మందు మాటికిమారుపాళ్ళు నమ్మకంగా పనిచేస్తుంది. కోళ్ల తెగుళ్ళకు ఇప్పుడు వాడబడుతున్న "ఎస్కారిడాల్" అనే మందుకంటే యిది మూడంతలుచవకగా తయారవుతుంది విదేశాలనుండి దిగుమతి చేయబడేవస్తువులతో తయారు చేయబడుతూ ఉండిన "ఎస్కారిడాల్" యేమంత నమ్మకంగా పనిచేసేదేకాదు.

ఈకొత్త మందు వాడకంవల్ల సమష్టి క్షేత్రాలలోని ప్రభుత్వ క్షేత్రాలలోని లక్షలాది కోళ్ళ ప్రాణాలు కాపాడబడుతున్నాయి.

అణుప్రయోగ దుష్ఫలితాలు

పది లక్షలమంది మరణించగలరని అంచనా

ప్యారిస్, అక్టోబర్ 4

ఇంతవరకు జరిగిన అణు ప్రయోగాల రేడియేషన్ ప్రభావం వల్ల పది లక్షలకు పైగా లుకేమియా కేన్సర్ వ్యాధులవల్ల మరణించగలరనిమ్గురు జపాన్ ఒక అమెరికన్ ఒక ఫ్రెంచి డాక్టర్లు సంయుక్తంగా ప్రకటించారు.

పత్రికా పరిశ్రమలో లాభదృష్టి పెరిగింది

నేటిపత్రికల విలువగూర్చి ప్రధాని అభిప్రాయం

బొంబాయి, అక్టో 4

పత్రికాపరిశ్రమ అనేది నేడు పెద్దపరిశ్రమగా మారి నిష్పాక్షిక సంపాదకీయవిధానం కన్నా లాభఉద్దేశమే పైచేయిఅవుతున్నదని ప్రధాని నెహ్రూ ఇక్కడ అన్నారు.

జన్మభూమి వార్తాపత్రికల గ్రూపు రజతోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ వీరు ఈమధ్య చాము చండీఘడ్‌లో ఎ-ఐ-సి-సి-సమావేశంలో వార్తాపత్రికలగూర్చి చేసిన ప్రస్తావనను వివరించారు- పత్రికలు నేడు దేశంలో పెద్ద ప్రయివేటు పరిశ్రమలయినవని ప్రజాస్వామ్యంలో పత్రికలు స్వతంత్రంగా స్వేచ్ఛాయుతంగా ఉండాలని అందుల్ల వీనిని ప్రభుత్వ విభాగంలోనికి చేర్చడమన్న ప్రశ్నే లేదన్నారు- పత్రికలు దేశసేవాభావంకన్నా లాభదృష్టితోనే ప్రధానంగా నడుపబడుతున్నాయని విమర్శించారు-

కోట్లకొలది రూపాయలు పెద్దపత్రికలలో గ్రూపుపత్రికలలో పెట్టడానికి కారణం లాభదృష్టికన్నా అన్యము కాదని అందువల్ల వ్యాపారదృక్పథం సంపాదకీయవిధానాన్ని రూపొందించుతున్నదని పూర్వంపత్రికా సంపాదకులకు శక్తిసామర్థ్యాలే వాని శక్తిగా నున్నవారల అభిప్రాయాలకు మంచివిలువ ఉండేదని ఇప్పుడు పెద్దవార్తాపత్రికల సంపాదకులకు ఎక్కువ విలువలేదని వారిఅభిప్రాయాలనుగురువచనాలుగా ఎవరూస్వీకరించడం లేదని ప్రధాని అన్నారు-

వన్యమృగ వారోత్సవం

శ్రీ తిమ్మారెడ్డి సందేశం

హైదరాబాద్, అక్టోబరు 4

మొన్న ఆరంభమయిన వన్యమృగ వారోత్సవం సందర్భంగా రాష్ట్రీయ వ్యవసాయ అటవీశాఖల మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈదిగువ సందేశంఇచ్చారు:

మనదేశపు అడవులు, వాటిలో వుండే జంతుజాలము, పక్షులు మన జాతికి అమూల్యమైన ఆర్థికాలు. ఇవి ప్రకృతికి రక్షణ ప్రాయమైన పెన్నిధులు. వన్యమృగాలు అనేక విధాలుగా ఉపయోగపడడమేగాక మన శాస్త్రీయావసరాలకూ అభిరుచి ప్రయోజనాలకూ ఎంతగానో ఉపకరిస్తున్నవి.

"యీ వన్యమృగ వారోత్సవంవల్ల మనదేశ వన్యమృగ సంపదను పరిరక్షించవలసిన అవశ్యకతను ప్రజలంతా గుర్తించడానికి అవకాశం కలుగుతుంది. వన్యమృగ సంరక్షణ ఈనాడొక క్లిష్టసమస్యగా వుంది. అభిజ్ఞులైన ప్రజలందరి దృష్టీ ఈ వారోత్సవంలో ఆ సమస్య పై కేంద్రీకృతం కాగలదు. తమ చర్యలవల్ల జాతీయ సంపదకు ఎట్టి విఘాతం కలుగుతుందో చివరకు ఫలితమేమవుతుందో ఏమాత్రం ఆలోచన లేకుండా అజ్ఞానం వల్లనో లేక బుద్ధిపూర్వకంగానో అడ, మగ, పిల్ల అన్నవివక్షత లేకుండా జంతువులనూ పక్షులనూ దొంగతనంగా వేటాడిగాని లేక ఇతర విధముగాని చంపేవారి చర్యలను బలీయమైన ప్రజాభిప్రాయమే అరికట్టగలదు నోరూ వాయీలేని అడవి మృగాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వ అటవీశాఖ చేయు కృషి మహోదాత్తమైనది. ఈకృషి విజయవంతం కావాలెనని నా ఆకాంక్ష.

ఉత్తమ జాతీయసంపద

ఆడవుల చీఫ్ కన్సర్వేటర్ శ్రీ దౌత్‌రాయ్ ఒక సందేశంలో ఇలా పేర్కొన్నారు:

మీలోటి వారికి తోడ్పడటంలో ఔచిత్యం వుంది. కాని నోరు లేని అడవి జంతువులకు తోడ్పడటం అంతకంటె పుణ్యకార్యమయినది. మనుష్యులు నిరంకుశత్వాన్ని యెదిరించి మానవ నిర్మితమయిన శాసన సహాయాన్ని, ప్రభుత్వ సహాయాన్ని పొందుతారు కాని నోరులేనిజీవాలు నిస్సహాయంగా అరుస్తాయి. లోలోపలే దుఃఖిస్తాయి. మీ జాతిని, సానుభూతినిచప్ప మరియే సహాయాన్ని అవి పొందలేవు.

ప్రకృతి మాత భూమి మీద ప్రతికే యితర ప్రాణులవలెనే వన్యమృగాలను సృష్టించింది. వాటివల్ల ప్రకృతికి ఒకతీరు ఒకఅందం వస్తాయి. వైవిధ్యం లభిస్తుంది ప్రకృతిని నాశనంచేసి, దాని స్థితిని అస్తవ్యస్తం చేయటానికి మనకు హక్కులేదు.

అసలు యేప్రాణినైనా చంపడమే పాపం, వినోదంకోసం చంపడం మరీ ఘోరపాపం. సుందరమయిన లేళ్ళు మనోహరమయిన నెమళ్ళు, తీరు పుట్టి పడే పెద్దపులి, సాధుపులయిన దుప్పులు వగైరాలను చూడండి. అమాయకమయిన యీ ప్రాణులను చంపకండి; ముందుతరాలకు వాటిని పదిలపరచండి. ఉచ్చస్థితిలోమన్న జంతుసంపద ఉత్తమమయిన జాతీయ సంపద.

అణాలూ, కానుల మానంలోవున్న తపాలా బిళ్ళలు

దశాంశమానపు తపాలా బిళ్ళలులోకి మార్చిడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 4

వాణిగడాలూ, ఎనిమిదడాలూ, పన్నెండడాలూ, రు 1-8-0 తపాలా బిళ్ళలనుతప్ప అణాల, పైసల తపాలా బిళ్ళల వాడకాన్ని 1959 అక్టోబరు 1వ తేదీనుంచి పూర్తిగా ఉపసంహరిస్తున్నందున ఆ రోజు వాటికి యింకా వాడుకచేయని ఆ తపాలా బిళ్ళలను 1959 నవంబరు 30 వ తేదీలోగా ఏ పోస్టాఫీసులో అయినా దశాంశ మానపు తపాలా బిళ్ళలుగామార్పించుకోవాలని తంతి, తపాలాశ

4 వ సంయుక్త వారము

అనుపమ చిత్రావారి

సంతాన్

కా॥ రాజేంద్రకుమార్, కామెడీకింగ్ నజీర్ హుస్సేన్, కోరస్ మైన లేలిత్వీని. డేవిడ్, నూతన నటుడు రీటా రాయ్-

జమ్ ఖుద్ మహల్
హైదరాబాద్.
చిత్రా
సికింద్రాబాద్.
ఆటలు: 6 30, 9-30 గం॥
కవితా పిక్చర్స్ రిలీజ్.
Trupix]

అందమైన 6 వ వారము.

చందమామ ఫిలిమ్స్ వారి

సిపాయి కూతురు

తా:- జమున, సూర్యకాంతం, వాగయ్య, గుమ్మడి, రాజనాల, బాలకృష్ణ, సత్యనారాయణ, రమణారెడ్డి.

సెలక్టు టాకీస్ బొల్లారం.
(పూర్ణా విడుదల)

ఇంపైన 10 వ సంయుక్త వారము.

రాజశ్రీ ప్రొడక్షన్స్

"శభాష్ రాముడు"

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, గిరిజ, గుమ్మడి, రమణమూర్తి, రేలంగి.

సాగర్ & అలంకార్
హైదరాబాదు. సికింద్రాబాదు.
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
మార్కండేయ-వరంగల్. రమేష్ టాకీస్-నిజామాబాద్.
(Nima) రాజశ్రీ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

రాజ్యం పిక్చర్స్

కృష్ణలీలలు

తా: రంగారావు, రేలంగి, గుమ్మడి, లక్ష్మీరాజ్యం-

రాజేశ్వర్ - సికింద్రాబాద్
ఆటలు: 6.00, 9-30 గంటలకు.
నవయుగ రిలీజ్.

మహత్తరమైన 8 వ సంయుక్త వారం

పద్మినీ పిక్చర్స్

వీరపాండ్య కట్టబ్రహ్మన

[గేవాకలర్ చిత్రము] [తెలుగు]

తా॥ శివాజీగణేశన్, జెమినిగణేశన్, ఎస్. వరలక్ష్మి, పద్మిని, రాగిణి.

నిర్మాత & దర్శకుడు: బి. ఆర్. పంతులు.
సంగీతం: వెంకటాచలం.

కమల్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-00 మరియు 9 30 గం॥
మరియు రామా - వరంగల్.
శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.
(Trupix)

బ్రిటన్ ఎన్నికలు:

అభ్యర్థుల నిర్ణయం, ఓట్ల లెక్కింపు

(హ్యూపిల్చెర్, ఫ్రాన్సిస్ బాయిడ్)

ఏ కొద్ది మందో మినహాగా, బ్రిటిష్ ప్రజలోని ప్రతి యువజనుడు, లేదా, ఐర్లెండు రిపబ్లిక్ పౌరుడు బ్రిటిష్ కామన్సు సభలో సభ్యత్వానికై పోటీ చేయటానికి హక్కు ఉన్నది. ఇంగ్లండు స్కాట్లెండు, ఐర్లెండు చర్చిలలోని మతాచార్యులు, రోమన్ కాథలిక్ చర్చిలోని మతాచార్యులు, ప్రభువులు, ఉన్మాదులు, సంవత్సరానికి పైగా జైలు శిక్షనుభవించుతున్న నేరస్థులు, గత 5 సంవత్సరాలలోను ఎన్నిక సందర్భంగా అవినీతి మీద శిక్షించబడినవారు పోటీ చెయ్యటానికి అర్హులుకాదు. ఇదే విధంగా ప్రభుత్వోద్యోగంలోనున్న కొన్ని వర్గాలు కూడ పోటీచెయ్యటానికి అర్హులుకాదు.

ఈ వర్గాలేవో 1957 కామన్సు సభ అనర్హత చట్టంలో నిర్వచించారు. వీటిల్లో న్యాయ శాఖోద్యోగులు, సివిల్ ఉద్యోగులు, కొంతమంది స్థానిక ప్రభుత్వాధికార్లు, సాయుధ బలములు పోలీసు దళములలోనివారు పబ్లిక్ కార్పొరేషన్లు ప్రభుత్వ కమిషన్లలోని సభ్యులు ఉన్నారు. కామన్వెల్తుకు బయటనున్న ఏ దేశంలోని శాసన సభ్యులైనవారే ఈ ఎన్నికలలో పోటీ చేయరాదని కూడ ఇదే చట్టం నిషేధించుతున్నది.

పార్లమెంటరీ అభ్యర్థులు రెండు వర్గాలలోకి వస్తారు పెద్ద రాజకీయ పక్షాల ప్రతినిధులు, స్వతంత్రులు. ప్రతి అభ్యర్థికి అతని పేరును ప్రతిపాదించేవాడు, బలపరిచేవాడు, ఆ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ స్థానికంగా 8 మంది ఓటర్లు ఉండాలి. ఉన్న తేడా ఏమిటంటే, స్వతంత్ర అభ్యర్థి తనను తానే నిర్ణయించుకొంటాడు. పార్టీ అభ్యర్థిని మాత్రం అతని పార్టీ శాఖ నిర్ణయించి నామినేటు చెయ్యవలసియుంది. ఈ విషయంలో ప్రధానమైన పార్టీల మధ్య పెద్ద తేడా ఏమీ లేదు. కన్సర్వేటివ్, లేబర్ రెండు పార్టీల స్థానిక కార్యకర్తలు కూడ అభ్యర్థులు కాగోరుతున్న వారిని రహస్యంగా 'ఇంటర్వ్యూ' చేస్తారు.

లేబర్ పార్టీ అభ్యర్థి నిర్ణయ సభ తరచు, అభ్యర్థిత్వంకోసమై పోటీ చేస్తున్న వారి నుధ్య నిర్ణయానికై ఓటింగు తీసికోవటంతో ముగుస్తుంది కన్సర్వేటివ్ల మాత్రం ఇటువంటి పోటీలు చాల తక్కువ ఉండేట్లు చూస్తారు. చిన్న పార్టీ అయిన లిబరల్స్‌లో ఈ తతంగ మేమీలేదు. పార్టీలన్నిటిలోను అంతిమ నిర్ణయానికి ముందు సాధారణంగా ప్రయివేటు చర్చలు జరుగుతాయి. ఇవే ఆ నిర్ణయానికి మార్గ దర్శకంగా ఉంటాయి

కిందటి యుద్ధంనుంచీ స్థానిక రాజకీయ పక్షాలన్నీ ఎక్కువగా స్వాతంత్ర్య ధోరణిని చూపించి, తమ జాతీయ కేంద్ర కార్యాలయంతమమీద బలవంతంగా బయట అభ్యర్థులను పెట్టే ప్రయత్నాలకు తీవ్రంగా విముఖత చూపించుతున్నాయి. అందుచేత ఇప్పుడు స్థానికంగా అభిమానించబడుతున్న అభ్యర్థులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది.

అభ్యర్థిగా నిర్ణయింపబడిన తర్వాత ఎన్నిక ప్రచారానికి ముందు ఆ అభ్యర్థి పక్షాన నలంచనంగా 'నామినేషన్' వెయ్యాలి. నామినేషన్ సమయాన అతడు స్వంతంగా 150 పౌన్ల ధనాన్ని డిపాజిటుగా ఇవ్వాలి. ఆ నియోజక వర్గంలో మొత్తం వేయబడిన ఓట్లయందు కనీసం 8 వ వంతు ఓట్లను తెచ్చుకోలేకపోయినట్లయితే ఆ అభ్యర్థి డిపాజిటు పోతుంది. చిలిపితనంగా పోటీచేసే వారిని నివారించటానికై ఇది ముందు జాగ్రత్త చర్య.

అమిత క్లిష్టమైన, నిరంతరం మార్పులు జరుగుతూన్న పెద్ద ఎన్నికల చట్టంలో డిపాజిటు నియమం కేవలం ఒక అంశం మాత్రమే. ఈ చట్టాన్నంతటినీ అభ్యర్థి ఏజెంటు క్షుణ్ణంగా అర్థంచేసికొని, అనుసరించవలసియుంది. తన అభ్యర్థి ప్రచారం ఎన్నికల నియమాలను భగ్నంచేయకుండా ఉండేట్లు చూసే బాధ్యత ఏజెంటుమీద ఉంది. లేకపోతే అతని అభ్యర్థిత్వం పనికిరాకుండా పోతుంది.

ఉదాహరణకు, ఇటీవలివరకు, ఓటర్లను పోలింగ్ స్టేషన్‌కు తీసుకొని వెళ్లటానికై ప్రతి అభ్యర్థి 20 కార్లవరకు ఉపయోగించటానికి మాత్రమే అనుమతి ఉంది. ఈ నిర్బంధం 1958 లో రద్దు చేయబడింది అయితే, అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి ఇంకా ఎన్నో నియమాలున్నాయి. ఒక అభ్యర్థి తన ప్రచారంకోసమై 450 పౌన్లను ఖర్చు పెట్టవచ్చును. దీనికి తోడు పట్టణ నియోజక వర్గాలలో అయితే ఓటరుకు ఒకటిన్నర పెన్నీల వంతున గ్రామ ప్రాంత నియోజక వర్గాలలో అయితే ఓటరుకు రెండు పెన్నీల వంతున ఖర్చుపెట్టటానికి అనుమతి ఉంది కర పత్రాలు పోస్టర్లు అచ్చు వెయ్యటానికి, హాలులను, బండ్లను అద్దెకు తీసుకోవటానికి, భత్యాలు మొదలైనవి ఇవ్వటానికి ఈ ఖర్చు జరగవలసి యుంది.

ప్రచార పద్ధతులు

సాధారణ ఎన్నిక ప్రచారం మూడు వారాలపాటు జరుగుతుంది. పోలింగ్ గురువారం జరగటం సాంప్రదాయంగా ఉంది. ఉపన్యాసాలు, సమావేశాలు, రేడియో ప్రసారాలు మొదలైనవి బుధవారం రాత్రితో ముగుస్తాయి. అంటే ఎన్నికల ప్రచారం దీర్ఘమైనదేమీకాదు. కాని చాల ముందుగా నిర్ణయించబడిన లేదా అప్పటికే పార్లమెంటు సభ్యుడుగానున్న అభ్యర్థియొక్క ఏజెంటు, పార్లమెంటు రద్దు కావటానికి చాల కాలం ముందే తన అభ్యర్థి విజయానికి పునాదులు వేయగలడు ఇంటింటికీ వెళ్ళి ప్రతి ఓటరును కలుసుకోవటం, ప్రచారానికి మంచి ప్రాతిపదిక. ఓటర్లు ఏ విధంగా ఓటు చెయ్యవచ్చును అన్నది ఏజెంటుకు అప్పుడే ఒక రకంగా అర్థమవుతుంది. దీనిని బట్టి, తన ప్రయత్నాలను ఎక్కడ కేంద్రీకరించాలో కూడ అతనికి తెలుస్తుంది- గైరుహాజరు ఓటర్లను ఓటు చేసేట్లు ప్రోత్సహించటానికై ఏమి చెయ్యాలి అన్నది కూడ అతనికి తెలుస్తుంది-ఇటువంటి ఓటర్లచేత ప్రతినిధి ద్వారాగాని, పోస్టుద్వారాగాని ఓటు చేయించవచ్చును.

ఏజెంటు పనులలో ఇవి ఒకటి.

ఎన్నిక ప్రచార పద్ధతులందు ఇప్పుడు గొప్ప మార్పు వస్తున్నది ఒకప్పుడు ప్రచారానికంతటికీ మూలాధారంగానున్న సమావేశాలకు ఇప్పుడు తగినంతగా ఆదరణలేదు. ఎన్నిక ప్రచారం సందర్భంగా టెలివిజన్ను ఉపయోగించటమన్నది, 1955 సాధారణ ఎన్నికలలో మొదటిసారిగా ప్రయత్నించబడింది. ఈ సంవత్సరపు ఎన్నికలలో టెలివిజన్ ఉపయోగం విస్తృతంగా ఉండాలని అన్ని పార్టీలు అంగీకరించినాయి. దీనికితోడు ఏ రోజుకారోజు ప్రచార వార్తలను ప్రచురించటంలో కూడ కొత్త పద్ధతి ఉంటుంది. శబ్ద రేడియోద్వారా కూడ ఎన్నికల ప్రచారం జరుగుతుంది. అయితే ఇది అక్రమించుకొనే కాలం తక్కువగానే ఉంటుంది.

బ్రిటన్‌లో 85 లక్షల కుటుంబాలకు టెలివిజన్ సెట్టులున్న కారణంగా, టెలివిజన్‌ద్వారా ప్రచారం విస్తరింపబడటం, జాతి ఎన్నిక అలవాట్లను మరింతగా మార్చుతుందనుట స్పష్టం. అయితే దీని ప్రభావం, సాంప్రదాయంగా వస్తున్న పద్ధతుల మీద ఎట్లా ఉంటుంది అన్నది ఎవ్వరికి తెలియదు.

1872 లో గ్లాడ్‌స్టన్ మొదటిప్రభుత్వం బ్యాలెటు చట్టాన్ని చేసినప్పటి నుంచి బ్రిటన్‌లో పార్లమెంటరీ ఎన్నికలు, స్థానిక ప్రభుత్వ ఎన్నికలకు రహస్య పద్ధతిన ఓటింగు జరుగుతున్నది. ఈ మార్పు ఒక్కసారిగా రాలేదు. 40 సంవత్సరాల పాటు పెద్దగా వాదోపవాదాలు జరిగిన అనంతరం వచ్చింది. రహస్య ఓటుఅన్నది బాధ్యతలేకుండా అధికారాన్ని ప్రదానం చేస్తుందని తార్కికులవాదం. అయితే బహిరంగ ఓటువల్ల ఓటు చేసే విధం వెల్లడై, ఓటరు పరిస్థితి దారుణమయ్యే అవకాశం ఉందనీ, అందుచేత ఓటింగు రహస్యంగానే ఉండాలనీ అన్న అభిప్రాయానికే చివరకు ఎక్కువ బలం లభించింది. తన యజమాని, భూస్వామి, లేదా ట్రేడ్ యూనియన్‌నుంచి భయము లేకుండా ఓటు చెయ్యటానికి ఓటరుకు పూర్తి స్వేచ్ఛ ఉండాలి.

పార్లమెంటరీ ఎన్నికలు, 1948 నాటి ప్రజాప్రాతినిధ్య చట్టంలో వివరణ సహితంగా పొందుపర్చబడిన నియమావళిని అనుసరించుతాయి. ప్రతి నియోజకవర్గంలోను ఓటర్ల రిజిస్టరు ఒకటి ప్రతి సంవత్సరం తయారుచేయబడి తపాలా కార్యాలయాలు, లైబ్రరీలు మొదలైన చోట్ల ప్రదర్శించబడుతుంది. ఈ మొదటి పట్టీ తాత్కాలికమైనది. ప్రజలు తమపేర్లు రిజిస్టరులో సరిగా ఉన్నాయో లేదో సరిచూసుకోవటానికై కొంత వ్యవధి ఇవ్వబడుతుంది. అతర్వాత అంతిమ రిజిస్టరు ప్రకటింపబడుతుంది.

21 సంవత్సరాల వయస్సుపైబడిన బ్రిటిష్ ప్రజలోని ఏ వ్యక్తి అయినా లేదా ఐర్లెండు రిపబ్లిక్ పౌరుడైన నివాసయోగ్యతలున్నట్లయితే ఓటు చేయవచ్చును. దీనికి కొన్ని మినహాయింపులున్నాయి ప్రభువులు(పీర్స్) మతిస్థిరంలేనివారు, సంవత్సరానికి పైగా జైలుశిక్ష ననుభవించుతున్న నేరస్థులు, గత 5 సంవత్సరాలలోను ఎన్నికల సందర్భంగా అవినీతిమీద శిక్షించబడినవారు ఓటు చెయ్యటానికి అర్హులుకారు.

ఓటు చేయగలవారిలోకూడ అందరూ పోలింగ్ స్టేషన్‌కువెళ్ళనక్కర్లేదు. ఎందుచేతనంటే, బయట దేశాలలోనున్న సాయుధబలసభ్యులు, ప్రభుత్వాధికార్లు, వారి భార్యలు, ఉద్యోగ స్వభావ కారణంగా పోలింగ్ స్టేషన్‌కు వెళ్ళటానికి వీలులేనివారు శారీరకంగా తగిన స్థితిలోలేనివారు పోస్టుద్వారాగాని ప్రతినిధి ద్వారాగాని ఓటుచెయ్యటానికి వీలున్నది.

ఓట్ల పెట్టెలు

ఒక విపులమైన కార్యక్రమ పద్ధతి ద్వారా ఓటు చెయ్యటం రహస్యంగా ఉంచబడుతున్నది. ఎన్నికల నిర్వహణలో 'డ్యూటీ' చేస్తున్న ఉద్యోగులందరూకూడ ఓటు రహస్యాన్ని కాపాడుతామని ప్రమాణం చెయ్యాలి. ఓట్లపెట్టెలలో ఓట్లు వెయ్యటానికి ముందు పోలింగ్ స్టేషన్‌వద్దగల అధికారి అక్కడనున్నవారికి ఖాళీపెట్టెలను చూపించి, వారినమక్షాన దానికి తాళంవేసి సీలు వెయ్యాలి.

ఓటరు తనకు బ్యాలెటు కాగితం ఇవ్వటానికిముందు, తనపేరు ఓటర్ల రిజిస్టరులో ఉన్నదని అక్కడి అధికారికి చూపించాలి. రిజిస్టరులోనున్న ప్రతిఓటరుకు విడిగా ఒక్కొక్క నంబరు ఉంటుంది. అతని ఓటింగు కాగితం ఇవ్వటానికిముందు, ఆ కాగితంమీద ఆపోలింగ్ స్టేషన్ ముద్ర వేయబడుతుంది. ఆఓటరు నంబరు ఓటింగ్ కాగితానికిచెందిన నకలు ముక్కమీద వేయబడుతుంది. అప్పుడు ఓటరు బయటివారికి కనిపించకుండాఉన్న "బూత్ లోపలకు వెళ్ళి తాను ఓటుచెయ్యదలచుకొన్న అభ్యర్థి పేరునెదురుగా "క్రాసు" గుర్తుపెట్టి, ఆ కాగితాన్ని మడిచి పెట్టెలో వేస్తాడు. ఓటింగ్ కాగితం మీద వర్షక్రమంలో అభ్యర్థుల పేర్లుంటాయి గాని పార్టీ చిహ్నాలేమీఉండవు. అంధులైన ఓటర్లు, చదువురాని ఓటర్లు ఓటు చెయ్యటానికి ప్రత్యేక సదుపాయాలున్నాయి. ఓటుకాగితం మీద క్రాసు గుర్తు మినహాగా ఏదైనా వ్రాస్తే ఆ ఓటు చెల్లకుండాపోతుంది. పోలింగ్ రోజు చివర పెట్టెలన్నిటినీ ఒక కేంద్రస్థానానికి తీసికొనివెళ్ళి, వాటినితెరచి ఓట్లను లెక్కించుతారు.

ఓటింగు కాగితాల నకలు ముక్కలను ఓటుచేసిన ఓటర్లను గుర్తుపెట్టిన రిజిస్టరును ఉపయోగించబడకుండానున్న బ్యాలెటు కాగితాలను సీలువేసే సీనియర్ అధికారికి పంపుతారు. ఎన్నికమీద ఫిర్యాదువస్తేతప్ప అవి అట్లా సీలువేసే ఉంటాయి. కామన్సు సభ, లేదా హైకోర్టు జడ్జి. కౌంటికోర్టు, ఎన్నికల న్యాయస్థానం ఉత్తరువులమీద మాత్రమే తనిఖీకై వాటిని తెరుస్తారు. అప్పుడు కూడ ఏ ప్రత్యేక ఓటరయినా ఏవిధముగా ఓటువేసిందీ వెల్లడిచెయ్యరు. అయితే ఆఓటు చెల్లకుండా పోయిందని ఋజువు అయినప్పుడు మాత్రం దానిని వెల్లడిచేయవచ్చును-

1948 నుంచీ బ్రిటన్‌లో ఓటింగు "ఒక మనిషికి ఒక ఓటు" అనే ప్రాతిపదికమీద జరుగుతున్నది. 1948 నాటి ఒక చట్టం - ఐదు ఓటింగ్‌ను (ప్లూరల్ ఓటింగ్)నురద్దు చేసింది. యూనివర్సిటీ పట్టభద్రులు వ్యాపారస్తులువంటి కొన్ని వర్గాలకు అప్పటివరకు రెండు రకాల ఓట్లు ఉండేవి. యూనివర్సిటీ పట్టభద్రులు యూనివర్సిటీ నియోజకవర్గాలలోను తాము నివాసముంటున్న నియోజక వర్గాలలోనుకూడ ఓటు చేసేవారు. 1948 లో ఇది రద్దు చేయబడింది.

బ్రిటన్‌లోని 630 నియోజకవర్గాలలోను ప్రతి ఒక్కటి ఒక సభ్యుడిని ఎన్నికచేసి పంపుతుంది. తన తర్వాత అభ్యర్థికంటే యెక్కువ ఓట్లు వచ్చిన తడు గెలుపొందుతాడు. అయితే ఈ అభ్యర్థికి మొత్తం పోలైన ఓట్లలో అధికభాగం వచ్చిఉండాలనే నియమ మేమీలేదు.

పోలింగ్ ముగిసిన తర్వాత అచరణ సాధ్యమైనంత త్వరగా, ప్రతి నియోజకవర్గంలోను రిటర్నింగ్ ఆఫీసరు నియమించిన ఒక కేంద్ర ప్రదేశంలో ఓట్ల లెక్కింపు జరగాలి. ఈ రిటర్నింగ్ ఆఫీసరు సాధారణంగా షెరీఫ్‌గాని, మేయరులేదా పట్టణజిల్లా కౌన్సిలు చైర్మన్‌గాని అయిఉంటాడు

దేశవాఙ్మయాన్ని ప్రజలే పోషించాలి

శ్రీ సుబ్బరామ శాస్త్రి వివరణ

విజయవాడ, సెప్టెం 29

"మార్గసాహిత్యాన్ని ప్రభుత్వమూ దేశవాఙ్మయాన్ని ప్రజలూ అనాదిగా పోషిస్తూవస్తున్నారు- ఇప్పుడుకూడా అల్లాగే దేశవాఙ్మయాన్ని ప్రజలేపోషించడం అవసరం" అని శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి జూబిలీ కల్చరల్ హాలులో స్థానికవస్త్ర వ్యాపారసంఘమువారు ఏర్పాటుచేసిన సాహిత్యసభలో ప్రసంగిస్తూ అన్నారు-

"అధికారి తారతమానుసరించ్యి మార్గదేశి కవితలు రెండూ చాలకాలం నుండి వస్తూనేఉన్నాయి. సాహిత్య ఎకాడమీ మార్గకవితను గురించి ఎక్కువశ్రద్ధవహింపవలసిరాగా ప్రజలు దేశికవితనుగూర్చి ఎక్కువబాధ్యత వహింపవలసిఉంటుంది- మార్గములు భిన్నములే అయినా భారతీయ సంస్కృతిని ప్రతిబింబింపచేసే రెండూ ఉపాదేయాలే"-

సంఘాధ్యక్షులు శ్రీ తేలప్రోలు వెంకటేశ్వర్లుగారు అభినందనములుతెలుపుతూ శ్రీ సుబ్బరామ శాస్త్రిగారు మార్గ దేశి కవితల రెంటిలో అరితేరినచేయియని ప్రశంసించారు- సభ్యుల కోరికపై శాస్త్రిగారు కావ్యగానం చేశారు.

(స్వ- వి-)

రాకపోకలు

పబ్లిక్ వర్కు సాఖ మంత్రి శ్రీ కె-వి- నరసింగరావు 1959 అక్టోబరు 6 వ తేదీ రాత్రి 7-30 గంటలకు రైలుదిగి కదం వెళ్తారు .అచ్చటి నుంచి ఆదిలాబాదు వెళ్ళి అక్టోబరు 9 వ. తేదీ ఉదయం 10 గంటకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

... .

సోషలిస్టు నాయకుడు డా॥ రామ మనోహర లోహియా ఢిల్లీనుండి ఆదివారం హైదరాబాద్‌కు తిరిగివచ్చారు. అక్టోబర్ 12 వరకూ అయన యిక్కడ ఉంటారు.

ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న. [ఎ--ఎల్. ఏ-] జిల్లా లలో సంఘ శాఖల్ని బలపరిచే దుకు పర్యటనను ప్రారంభించారు. అక్టోబర్ 8 నుండి 12 వరకూ విజయవాడ, గుంటూరు, తాడేపల్లి గూడెలలో సభలలో ప్రసంగిస్తారు-



ఢిల్లీలో జరుగనున్న ప్రపంచ వ్యవసాయ సంతలో అమెరికన్ పెవిలియన్‌లో ప్రదర్శన నిమిత్తం గతవారం అమెరికానుంచి విమానంలో వచ్చిన కోడిపిల్లలు, ప్రదర్శన నాటికి ఇవి ఒక్కొక్కటి 5 పౌన్లు ఉంటుంది; ప్రస్తుతం 1 న్నర పౌనులు మాత్రమే ఉన్నవి. ఇవి పుంజులేకుండానే పొదగదని గుడ్లు(వెజిటేరియన్ ఎగ్స్)పెడతవి.

నాగార్జున సాగర్ డామ్

తెండరు నోటీసు

నెం. 15/59 60/WS/T. తేది 30 9 1959

దిగువ పనులకు ప్రాంక్టులో రిజిస్టరయిన ఎ క్లాస్ కంట్రాక్టర్లు, స్టేట్ పి.డబ్ల్యు.డి. లేక ఇతర రాష్ట్రములు మరియు కేంద్ర ప్రభుత్వ కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి-టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, బిల్డింగ్ అండ్ రోడ్స్ డివిజన్, విజయపురి సౌత్ [P.O] నల్గొండ జిల్లా [ఆం.ప్ర.]కు 2-11-59. సా॥ 4-0 గం. వరకు అందజేయవలెను. టెండర్లు అదేరోజు సా॥ 4-0 గం. తెరువబడును

టెండరు ఫారములు ఇతర డాక్యుమెంట్లు 1 10-59 నుండి 26-10-59 వరకు సెట్టుకు రు. 2.04న.పై. చెల్లించిన పైవారి కార్యాలయమునుండి పనిరోజులలో పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	చెల్లించవలసిన డిపాజిట్ పైకం	పూర్తిచేయవలసిన గడువు-
[1]	హిల్ కాలనీవద్ద ఎస్. జి.ఓల హాస్టల్ కొరకు డబ్ల్యు సి.యూనిట్లు 18 గదులవి 8 బ్లాకులు మరియు కిచన్, బాత్‌ల యొక్క 8 బ్లాకుల నిర్మాణము.	రు. 2,570/-	6 మాసములు (ఆరుమాసములు)

ఫారమ్ ఆఫ్ కంట్రాక్టు. లమ్సమ్

10వ టి. బి. సీల్ అమ్మకపుఉద్యమం

(ట్యూబర్ క్లోసెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారిచే యేర్పాటుచేయబడినది)

క్షయవ్యాధి నిర్మూలనకు టి. బి. సీళ్ళు కొనండి

ప్రతిబిళ్ళ ఖరీదు 10 న. పై మాత్రమే

సీల్స్ వసూళ్ళనుండి ఆంధ్ర ప్రదేశ్‌లో:

1. హైదరాబాద్‌లో గృహనియంత్రణ టి. బి. సర్వీసు నిర్వహించుచున్నది.
   4 లాంబెట్టా రిజాలు కొనబడినవి.
   ఒక మ్యూస్ మినియేచర్ రేడియోగ్రఫీ అపార్టస్‌కొని గృహనియంత్రణ టి. బి. సర్వీసుకొరకుగల మోబిల్ వ్యాన్‌లో యేర్పాటుచేయబడి యున్నది.
2. హైదరాబాద్ ఎర్రగడ్డలోగల ఛెస్టు మరియు ట్యూబర్ క్లోసెస్ వ్యాధుల ఆస్పత్రిలో 41 బెడ్స్‌గల ఒక పిల్లలవార్డు నిర్మాణములోనున్నది.
3. విశాఖపట్నం టి. బి. శానిటోరియంలో సింగిల్ బెడ్ వి వాలుగు వార్డులు నిర్మాణములో నున్నవి.
4. గుంటూరుజిల్లా మంగళగిరిలోగల టి- బి- శానిటోరియంలో బెడ్ సంఖ్య 160 కి చేయుచున్న నిర్మాణమునకు సహాయం చేయనైనది.
5. మందులు, ఆహారము మరియు వస్త్రముల కొనుటలో క్షయ రోగులకు ఆర్థికముగా సహాయము చేయబడుచున్నది.
6. ఎర్రగడ్డవద్ద టి- బి- ఆస్పత్రివద్ద క్షయ రోగులకొరకు పునరావాస కేంద్ర ప్రారంభమునకు సహాయము చేయనైనది.
7. కర్నూల్‌వద్ద టి- బి- ఆస్పత్రి నిర్మాణమునకు సహాయము చేయబడినది

టి. బి. సీల్స్ లభించు ప్రదేశములు:-

ఎక్స్-ఆఫిషియో సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ ట్యూబర్‌క్లోసెస్ అసోసియేషన్, బర్కత్‌పుర, హైదరాబాద్. మరియు ఆంధ్రప్రదేశ్‌లోగల జిల్లా ఆరోగ్య అధికారులు, మెడికల్ సంస్థలు, విద్యాసంస్థలు, జిల్లా కలెక్టర్లు, తహసీల్ దార్ల వద్ద దొరుకును.

ప్రకటనస్థల విభాగము:

సమాచార మరియు పౌరసంబంధాలశాఖ,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్.

దసరా - దీపావళి తగ్గింపు రేట్లు

బనారస్ - కాటన్ అండ్ టస్సూ
కంచి అండ్ మైసూరు సిల్కులు
లక్నో ఆర్ వర్క్ అండ్ బొంబాయి ప్రింట్లు

చీరెలు

అన్ని 12 శాతం తగ్గింపు

ఎం. బి. సంఘి
పత్తర్‌గట్టి. ఫోన్ నెం. 5651 హైదరాబాద్
(A. A.)

అందరూ మెచ్చుకొనుచున్నారు

రుంగ్టడ్రిసెస్

అందమునకు, పొడవునకు, మన్నికకు తగినవి-

లభించు ప్రదేశము:

రుంగ & కంపెనీ

పత్తర్‌గట్టి హైదరాబాద్ ఫోన్: 5560 | మహాత్మాగాంధీరోడ్ సికింద్రాబాద్ ఫోన్: 74291

దసరాకొరకు నూతన స్టాకు ప్రత్యేకముగా తయారుచేయబడినది.

[A. A.]

రేడియో కార్యక్రమము

హైదరాబాద్ - ఎ

మంగళవారం, అక్టోబర్ 6
405.4 మీ (740 కిలోసై)

ఉ. 6-30 సుప్రభాత్ (ఎ.ఠి) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని: నవగ్రహ కీర్తనలు 7-00 తె. వా. 7-15 విజయవాడ వారి 7.45 సంగీత శిక్షణ 8-00 అం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 వర్తమాన సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, కార్మికులలో ప్రమాదకరణ నివారణము, నిర్మితి [ఠి]. 1-00 ప్రభాకాలే 1-30 నాట్య గోష్ఠి నిలయ విద్యార్థులు 1-50 తె. వా. 2 00 నయొలిన్: నిలయ విద్యార్థులు 2-10 ఉ. వా. 2 20 హైదరాబాద్ నివేదిక 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు 7 00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 "పాపాత్మనందిని" సారస్వత కార్యక్రమము, సామెతల్లో కథలు ప్రసంగము 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ] 7-50 ప్రసంగం [హిందీ] 8-00 శ్రోతలు కోరిన పాటలు [ఠి], 8-30 పాలాలసావిత్రి దేవి 9-00 అం.వా. 9-15 ఉ వా, 9-30 ఎ ఐ ఆర్. వాద్యబృందము [విజయవాడ నుండి లైవ్] 10 00 ప్రభాకాలే 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ [7140 కిలోసై]
ఉ: 6-30 హైదరాబాద్ ఎ వేళ 8-45 ప్రసార సమాప్తి.
30.86 మీ [9720 కిలోసై]
మ: 12-30 హైదరాబాద్ ఎ వేళ 2-00 శాస్త్రీయ సంగీతము [ఠి] 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
3-45 హైదరాబాదు ఎ వేళ 4-15 ప్రసార సమాప్తి.
60.14 మీ [4988 కిలోసై]
సా॥ 6-00 హైదరాబాద్ ఎ వేళ 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30, హైదరాబాదు ఎ వేళ 7 45 వేణువు: నిలయ విద్యార్థులు 8-00 హైదరాబాద్ ఎ వేళ 9 15 శాస్త్రీయ సంగీతము [ఠి]. 9-30 హైదరాబాద్ ఎ వేళ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీటర్లు [840 కిలోసై]
ఉ: 6-30 సుప్రభాతం 6-40 భక్తి రంజని 7-00 తె. వా, 7-15 ఎ. వి. ఎస్: కృష్ణారావు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8-00 అం. వా, 8-15 హిం. వా. 8-30 ప్రసార సమాప్తి.
మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 పేరంటము, యువతీ సమాజము 1-30 మానికొండ కమలాదేవి 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి-
3-30 వేణువు: నిలయ విద్యార్థులు 3-45 పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి-
సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని పారస్వత కార్యక్రమము 7-45 కాళ్ళబృందం పాటలు [ఎ.ఠి], 8-00 ఎ వి ఎస్ కృష్ణారావు: వయొలిన్ 8-30 కల్పలత- శ్రోతల కోరిన పాటలు [ఎ.ఠి]. 9 00 అం. వా, 9-15 ఎ.ఐ.ఆర్. వాద్యబృందం 10-00 మానికొండ కమలాదేవి 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

జ్ఞాపకం ఉంచుకోడం తేలికే . . .
శ్రీ గజానన్ స్టోర్స్
సుల్తాన్‌బజార్, చౌరస్తా, హైదరాబాద్.
అన్ని రకాల
చీరెలు * బట్టలు * స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రలు
దసరా-దీపావళికి
తగ్గింపు రేట్లు
వచ్చి చూడండి.
A A.

మా పోషకులందరికి
తమ సౌకర్యముకొరకు
1-10-1959 నుండి
మా స్పేర్‌పార్ట్స్ షాప్
62/1. మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్ నందు (ఫోన్: 6688)
ప్రారంభించనైనది
షెవర్‌లెట్ & వాక్స్‌హాల్, జి. ఎమ్ పార్ట్స్.
స్పెషలిస్టులు:-
రుస్తుమ్‌జీ & సన్స్
(పూర్వపు హార్మస్‌జీ అండ్ కంపెనీ భాగస్తుడు)

Edited, Printed and published by N Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Printing Press Hyderabad (A.P)

రష్యాలో నీటి చిలకరింపు వ్యవసాయం

సోవియట్ దేశంలో సరియైన నీటి సరఫరాలేక, వ్యవసాయం పూర్తిగా వర్షాలపైననే ఆధారపడి ఉన్న ప్రాంతాలలో నీటి చిలకరింపు వ్యవసాయపద్ధతి బాగా అమలులోకి వచ్చింది. వర్షాలు పడని కాలంలోను వేసవి కాలంలోను యీపద్ధతి ముఖ్యముగా ఉపయోగింపబడుతుంది.

ఉద్యాన కృషిలోను, బంగాళదుంపలు, పశుగ్రాసం, తదితర పంటల సేద్యంలోను నీటి చిలకరింపు పద్ధతి ఉపయోగింపబడుతుంది.

నీటి చిలకరింపు వ్యవసాయము వరద భూముల్లో చాలా ఉపయోగకరముగా ఉంటుంది. సారవంతమైన యీభూముల్లో నెమ్ము అవసరమయ్యే విలువైన మొక్కలు బాగా పెరుగుతాయి. నమంగా ఉండని యీ భూములకు నీటి పారుదల యేర్పాట్లను చేయడం సాధ్యంకాదు- కాని నీటి చిలకరింపుకు మాత్రం యెటువంటి ఆటంకాలు ఉండవు. నీరు సమీపంలో ఉండడంవల్ల దానినిచిలకరింపు పద్ధతితో మొక్కలకు అందజేయడం అతితక్కువ ఖర్చుతో జరుగుతుంది.

ఉమధ్య నీట చిలకరింపు వ్యవసాయపద్ధతి నీటిపారుదలకు ఏర్పాట్లు ఉన్న ప్రాంతాలలోగూడా ఉపయోగింపబడుతున్నది పత్తి, పూలతోటల పెంపకం, తేయాకు తోటల పెంపకం మొదలైన వాటికి యీ పద్ధతి ఉపయోగింపబడుతున్నది.

చిన్న విస్తీర్ణంగల పొలాలకు చిన్న మధ్యతరహా "రేంజి" నీటి చిలకరింపు పరికరాలతో నీరు సరఫరా చేయబడుతుంది- నీటి చిలకరింపుకు ప్రత్యేకమైన చిమ్మెన గొట్టంగల పైపు లైన్ల ద్వారా నీరు జల్లబడుతుంది.

75 మొదలుకొని 125 యెకరాల విస్తీర్ణంగల పొలాలకు దీర్ఘపు 'రేంజి' యంత్రాలద్వారా నీరు చిలకరింపబడుతుంది- ట్రాక్టరుయొక్క యంత్రశక్తి యిందుకు ఉపయోగింపబడుతుంది- తాత్కాలికంగా త్రవ్వబడిన కాలువలనుండి ఈ యంత్రాలకు నీరు సరఫరా చేయబడుతుంది- ఈ యంత్రాలు గంటకు 100 మనపు గజపు మీటర్ల నీటిని పొలాలపైన చిలకరిస్తాయి- ఒక్కొక్క పంటకాలములో 100 మొదలుకొని 125 ఎకరాలకు యావిధంగా నీటిని సరఫరా చేస్తాయి.

చక్కని ప్లాను ప్రకారం వేయబడిన 150-250 ఎకరాల విస్తీర్ణపు పొలాలలో "హై డ్యూటీ డబుల్ బార్" చిలకరింపు యంత్రాలద్వారా నీరు జల్లబడుతుంది- ఈ యంత్రాలను అఖిల యూనియన్ హైడ్రాలిక్స్ ఎండ్ మీలియొరేషన్ వైజ్ఞానిక- పరిశోధనా సంస్థవారు తయారు చేశారు- ఈ యంత్రాలకు సెంట్రిఫ్యూగల్ పంపులు అమర్చబడి ఉంటాయి- శాశ్వతంగా ఉండే కాలవనుండగాని లేక తాత్కాలికంగా త్రవ్వబడిన కాలవనుండిగాని నీటిని తీసుకొని 134 గజాల వెడల్పు భూభాగంపైన సమముగా చిలకరిస్తాయి-

డబుల్‌బార్ యంత్రపు పంపులు గంటకు 80మనపు గ్యాలన్‌ల చొప్పున నీటిని చిలకరిస్తాయి- మీడియమ్ పవర్ టైర్ పిల్లర్ ట్రాక్టరుమీద ఈ యంత్రం అమర్చబడి ఉంటుంది- ఒకే మనిషి దీనిని నడుపుతాడు- ఒక్కొక్క పంట కాలంలో ఒక్కొక్క యంత్రం 250 మొదలుకొని 300 యెకరాల పొలాలకు నీటిని అందజేయగలుగుతుంది.

పక్తా-అరల్ (ఉజ్బెక్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్) ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం పత్తి సేద్యానికి డబుల్ బార్ చిలకరింపు యంత్రాలను వినియోగిస్తున్నది- ఈ పద్ధతితో నీరు సరఫరా చేయబడిన పొలాల్లో హెక్టర్ ఒక్కంటికి 55 మణుగులకుపైగా పత్తి పండింది- కాలువలుకట్టి నీటిని సరఫరాచేసే పద్ధతికంటే యీ పద్ధతి ద్వారా నీరు తక్కువగా వ్యయమవుతుంది- యంత్ర పరికరాలను, నీటిని పరిపూర్ణంగా వినియోగించుకోవడం కోసం పొలాలకు నీరు రాత్రింబగళ్ళు సరఫరా చేయబడుతుంది- రాత్రిళ్ళు నీరు చిలకరించినట్లయితే నీరు ఆవిరై పోవడం తక్కువగా ఉంటుంది.

సోవియట్ దేశంలోని మధ్య ప్రాంతాల్లో కొంచెం నీటితో చిలకరింపు జరుగుతుంది కాని దక్షిణపు ప్రాంతాలలో, యెక్కువ మొత్తంలో నీరు చిలకరింపబడుతుంది. ఇక్కడ విత్తనాలు యెక్కువ లోతున నాటబడవు గాబట్టి అలా చేయవలసివస్తుంది.

భూమి సమంగాలేని ప్రాంతాలలో ప్రత్యేకంగా ఒక పద్ధతిని యేర్పరచబడిన పైపులద్వారా నీరు చిలకరింపు యంత్రాలకు సరఫరా చేయబడుతుంది. ఇందుకు ఎస్పోసిమెంటు పైపులు ఉపయోగించబడుతాయి ఒక పైపుకు శాఖను తీయాలన్నప్పుడు ఫెర్రో కాంక్రీటు వస్తు పరికరాలతో అయేర్పాట్లు చేయబడుతాయి.

నీటి వనరులు పొలాలకు సమీపంలో ఉన్నట్లయితే సంచారక పంపు కేంద్రాలు ఆ నీటిని పంపువేస్తాయి- 100-250 మిల్లిమీటర్ల వ్యాసరేఖగల పంపులు ఇందుకు ఉపయోగింపబడుతాయి- మెరకగా ఉన్న నదులనుండి, నీటి గుంటలనుండి, కాలువలనుండి నీరు ట్రాయిలర్ పంపుల సహాయంతో తోడబడుతుంది- పెద్ద నీట వనరుల నుండి నీరు నీటిపైన తేలే పంపుల సహాయంతో తోడబడుతుంది-

సమష్టి వ్యవసాయ క్షేత్రాలు నీటి చిలకరింపు యంత్రాలను స్వయంగా కొనుక్కొంటాయి- వాటి ఖరీదు అధికంగా వచ్చే పంటద్వారా త్వరలోనే వచ్చేస్తుంది- అంతేగాక, ప్రభుత్వం కూడా సమష్టి వ్యవసాయ క్షేత్రాలకు అనుకూలమైన షరతులపైన చిలకరింపు యంత్రాలను సరఫరాచేస్తుంది-

నీటి చిలకరింపు వ్యవసాయ విధానాన్ని బాగా అభివృద్ధిలోకి తీసుకొనిరావడానికి సోవియట్ దేశంలో విస్తృతంగా పరిశోధనలు జరుగుతున్నాయి- ఈ వ్యవసాయ విధానానికి గొప్ప భవిష్యత్తు ఉన్నదన్న విషయంలో యెటువంటి సందేహమూలేదు-

(—జి. మెతెల్‌స్కీ)

దొమ్మీలో ఒకనిమృతి

నెల్లూరు, అక్టోబర్ 4

ఇక్కడికి పదిమైళ్ల దూరంలో గల లెబ్బూరు గ్రామంలో జరిగిన దొమ్మీలో ఒకరు చనిపోయారు, దొమ్మిదిమంది కి స్వల్పంగా గాయాలు తగిలాయి.

ప్రజల సౌకర్యార్థం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సరసరఫరా దుకాణాలు అదివారానికి బదులు శనివారం మూసి ఉంటాయి.

సోషలిస్టు నాయకుడు డా॥ రామమనోహర్ లోహియా నేటి సాయంత్రం 6 గంటలకు ప్రభాపగిర్జి లోకిలో భారతదేశంలో వ్యవసాయం" అనే అంశంపై ప్రసంగిస్తారు-

సంక్షిప్తవార్తలు

సోషలిస్టు జాతీయ కమిటీ

హైదరాబాద్, అక్టో 4: సోషలిస్టు పార్టీ జాతీయ కమిటీ అక్టోబర్ 23, 24, 25 తేదీలలో గౌహాతిలో సమావేశమౌతుందని పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. నెహ్రూకు నవంబర్ 25; ఢిల్లీలో డిమాండ్లను సమర్పిస్తూ ప్రదర్శన జరుగుతుందట-

ద్వార కావద్ద వైట్ హౌస్

బొంబాయి అక్టో 4 ఆసియాలో కెల్లా శక్తివంతమైన ఒక వైట్ హౌస్ నిర్మాణం సౌరాష్ట్ర తీరంలోని ద్వారకావద్ద ప్రారంభమయింది.

దహనాయకే ప్రకటన

కొలంబో, అక్టో 4: తానుకుంటారు నాయకే అక్రమాలాడలో నడుస్తానని ఆయన విధానాలనే అమలు జరుపుతానని సింహళ మాతన ప్రధాని శ్రీ విజయానంద దహనాయకే నిన్న తన తొలి విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు. సింహళం ప్రపంచ శాంతిశక్తి కృషి చేస్తుందన్నారు-

బెదిరింపు లేఖలు

సింహళ ప్రధానిని కత్తితో పొడిచి చంపుతామంటూ దహనాయకేకు లేఖలు వస్తున్నవి. ఆయన ప్రధానిగా మూడు నెలలుకూడ ఉండరని ఆ లేఖలు పేర్కొన్నవి ప్రధానియిచ్చిన రక్షణ ఏర్పాట్లను గట్టి పరిచారు- పండర్శకుల్ని తణిఖీచేసే లోనికి పంపుతున్నారు-

జపాన్‌పట్ల భారత నాయకుల సానుభూతి

న్యూఢిల్లీ, అక్టో 4: జపాన్ తుఫాన్‌లో చనిపోయినవారిపట్ల సానుభూతి తెలుపుతూ భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ, జపాన్ చక్రవర్తి, ప్రధానికి సందేశాలు పంపారు- ఆ తుఫాన్‌లో 8,6 0 మంది చనిపోయారు-

బక్షి సోదరుని మృతి

శ్రీనగర్, అక్టో 4: జమ్మూ కశ్మీర్ ప్రధాని బక్షి గులాంమహ్మద్ సోదరుడు బక్షి వలిమహ్మద్ కార్గిల్ నుండి శ్రీనగర్‌కు మోటార్‌లో పోతుండగా అది తిరగబడటంవల్ల చనిపోయారు-

కులుకు విమాన పర్వీసు

న్యూఢిల్లీ, అక్టో 4: హిమాలయాలలోని ఆరోగ్య కేంద్రంకులుయికు ఢిల్లీనుండి విమాన పర్వీసు నిన్న ఉదయం ప్రారంభించబడింది-

కాంబోడియా రెఫరెండం

పాన్‌పెన్, అక్టో 4: ప్రజలకు తన విధానం కావాలో లేక యుద్ధవిముఖ వాయకులు కావాలో నిర్ణయించుకొనే అవకాశమివ్వడానికి రెఫరెండం జరపాలని కాంబోడియా ప్రధాని సరోత్తం సింహనౌక్ నిర్ణయించారు-

తిండిగింజల ప్రభుత్వ వ్యాపారానికి వ్యతిరేకత

పొరంగాబాద్, అక్టో 4: తిండిగింజల ప్రభుత్వ వ్యాపారం ధరలస్థాయికి చాలా వస్తాన్ని కలిగిస్తుందనీ, కామ్యుత్వరపడి ఆ నిర్ణయాన్ని స్వీకరించమనీ బొంబాయి ఆహార మంత్రి శ్రీ కాజీ అన్నారు-

లాంచి ప్రమాదంలో ఒకనిమృతి

బొంబాయి హార్బర్ వద్ద నిన్న ఒక పోలీసు లాంచిలో ప్రేలుడు ప్రమాదం సంభవించి ఒక పోలీసువ్యక్తి మరణించడం మరొకడు తీవ్రంగా గాయపడటం జరిగింది-

పాక్ సైన్యాధికారికి ఉద్వాసన

కరాచీ, అక్టో 4: పాకిస్తాన్ సర్వసేనాని హబీబుల్లాఖాన్ రిటైరయినట్లు నేడు గజెట్‌లో ప్రకటించబడింది- నిర్బంధంగా యిది జరిపించబడినట్లు భావించబడుతున్నది-

దామోదర నది వరదల తగ్గుముఖం

ద్వారకానది వరదల ఉధృతం

బుర్దాన్, అక్టోబర్ 4

దామోదరనదివరదల తగ్గుముఖం పట్టినవి. మొత్తం రెండు చదరపు మైళ్ళ ప్రాంతం వరద నీట మునిగిపోయి 100 గ్రామాలలో రాకపోకలునిలిచిపోయినవి.

వరదబాధితులకు సహాయ కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నవి

మూడు చోట్ల ముగ్గురు యిద్దు కూలిచనిపోయారని శ్రీదాశరథి, [ఎ.ఎల్.ఎ] పేర్కొన్నారు- 16 యిండ్లు జమలాపూర్‌లో కొట్టుకొని పోయినవట.

ద్వారకానది వరదలు

మర్షిదాబాద్ జిల్లాలో ద్వారకానది వరదలు ఎక్కువయినవి- కాందిపట్టణంలో వరదనీరు ప్రవేశించినది- మర్షిదాబాద్, బారువా, భరత్‌పూర్‌లకు మిగతాప్రపంచంతో సంబంధాలు తెగిపోయినవి హౌరా జిల్లాలో వరికి గండ్లు పడినవి.

నగర వార్తలు

ఉపాధ్యాయులకు రేడియో కార్యక్రమాలు

ఆలిండియా రేడియో పాఠశాలలకు, వివిధ వయోవర్గాలకు చెందిన విద్యార్థుల నిమిత్తం వేర్వేరు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నది ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం సహకారం, ఆంధ్రప్రదేశ్‌లోని విద్యా సంస్థలు పనిని చూస్తున్న సిబ్బంది సహకారం తీసుకొనబడుతున్నవి ఈసంవత్సరం, పాఠశాలా ప్రసారాలు పాఠ్యప్రణాళికలో ఒక భాగమయినవి. శ్రోతల పుస్తకాలనుబట్టిచూస్తే, రేడియో పరియడు, ముగిసిన వెంటనే దానిపై చర్చ జరుగుతుంది. విద్యార్థులకు డిబేటింగు సొసైటీ లేక క్రికెట్ ఆటవలెనే ప్రీతికరంగా వుటున్నది. రేడియో గంట విజయం వుపాధ్యాయులపైఆధారపడి వుంటుంది విద్యా విషయక కార్యక్రమాలు యింకా పరిపక్వంగా పనిచేసి, యెక్కువ వుపయుక్తంగా వుండటానికి, ప్రత్యేకం వుపాధ్యాయులకు వుద్దేశించబడిన చిన్నచిన్న కార్యక్రమాలు ప్రసారం కావాలని అనుభవం దృష్ట్యా భావించబడుతున్నది. ఈ ప్రయోజన సిద్ధికై ఆకాశవాణి, హైద్రాబాదు 1959 అక్టోబరు 5 నుంచి 8 వరకు ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది పై తేదీలలో వాటిని మధ్యాహ్నం 3-45 నుంచి 4 15వరకు వినవచ్చు ఆలిండియా రేడియో హైద్రాబాదు కేంద్రం డైరెక్టరు యీ కార్యక్రమాల విషయంలో వుపాధ్యాయుల సూచనలను, అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నారు.

కుటుంబనియంత్రణ ప్రచారం

చార్‌కమాన్‌లోని అగర్వాల్ మహేశ్వరీ దళ్ యాజమాన్యంలో కుటుంబనియంత్రణ సమితివారు ఒక పథకాన్ని ఏర్పాటు చేశారు. ఒక ఫిల్మ్ ప్రదర్శనంకూడ చూపబడింది. చాలమంది స్త్రీలు హాజరైన యీ సమావేశానికి శ్రీమతి ప్రేమలతాగుప్త అధ్యక్షత వహించారు.

శ్రీమతి గుప్త తన ప్రసంగంలో నేటి ఆర్థిక పరిస్థితులలో జననాన్ని అరికట్టవలసిన అవసరాన్ని వివరించారు. శ్రీమతి సత్యావతీశాస్త్రి కుటుంబ నియంత్రణ పద్ధతుల్ని వివరించారు.

రెక్స్‌టైల్ కార్మిక సంఘం

ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్ కార్మిక సంఘార్యక్షుడుగా శ్రీ పి- పంజీవరెడ్డి ఎన్నుకోబడినారు శ్రీ ఎస్- బి- సత్యనారాయణ ఉపాధ్యక్షుడుగా, శ్రీ డి- అచ్చయ్య ప్రధాన కార్యదర్శిగా, శ్రీ జి శ్రీనివాసరావు, బి- కాలారాం కార్యదర్శులుగా, టి.పోచయ్య, బి- పోచయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా, జి యాదగిరి కోశాధికారిగా, మరో 13మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి.

తూర్పుజర్మనీ పరిశ్రమల ప్రతినిధివర్గం

తూర్పు జర్మనీ లఘుపరిశ్రమల ద్వివార్షిక ప్రతినిధివర్గ వాయకుడు శ్రీ ఓటో నిన్న హైదరాబాద్ వచ్చారు. నవనగర్ పారిశ్రామిక ఎస్టేట్‌ను, ఉభయ నగరాలలోని వివిధ పరిశ్రమల్ని ఆయన సందర్శించారు- ఈప్రతినిధివర్గంలోని మరోవ్యక్తుడు స్కీముడ్తు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. ఆయన సోమవారం యిక్కడికివస్తారు- వారు వరంగల్, విజయవాడలకు వెళ్ళి అక్టోబర్ 10న తిరిగి హైదరాబాదు వస్తారు- అధికార, వ్యాపార ప్రతినిధులతో వారు చర్చలుజరుపుతున్నారు-

ఎస్. ఇ. కార్మిక సంఘం

సైంటిఫిక్ ఇంజనీరింగ్ కార్మిక సంఘ సర్వసభ్య సమావేశంలో శ్రీ కె- ఎల్- మహేంద్ర వచ్చే సంవత్సరానికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు- శ్రీయుతులు పి లక్ష్మీదాస్, ఎం- సిద్దికి ఉపాధ్యక్షులుగా సాలంపహాడీ, రహీం, జబ్బార్, పాండు కార్యదర్శులుగా ఎన్నుకోబడినారు.

సిమెంటు ప్యాకింగ్ ఛార్జీలు

1959 అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 వ తేదీ వరకు సిమెంటు ప్యాకింగ్ ఛార్జీలు కొత్త డిడబ్లు సీన్ గోనె సంచులలో ఒక టన్నుకు రూ. 11.65 నయా పైసలు అవుతాయి.

సిలోనుకు బర్మా బియ్యం

కొలంబో, అక్టో 3

నాలుగు సంవత్సరాలకాలానికు ఏటా 3 లక్షల టన్నుల బియ్యాన్ని బర్మా నుండి కొనుటకు సిలోన్ ప్రభుత్వం ఒప్పందం చేసుకొన్నది- సిలోన్ ఈ బియ్యం బదులు ఏటా 8 వేలటన్నుల కొబ్బరిమానె దిగుమతి చేసుకొనగలదు-

మీకు తెలియునా...?

చిన్న పరిశ్రమల జాతీయ కార్పొరేషను

ఫార్డు ఫౌండేషనువారి అంతర్జాతీయ ప్రణాళికా బృందం సిఫార్సు ప్రకారం ఇండియా ప్రభుత్వం చిన్న పరిశ్రమల జాతీయకార్పొరేషనను 10 లక్షల రూపాయల పెట్టుబడితో ఒక జాయింటు స్టాకు కంపెనీగా 1955 ఫిబ్రవరిలో ఏర్పరిచారు.

ఈ కార్పొరేషను ప్రధానంగా చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం యివ్వడానికి ఉత్పత్తి పద్ధతులు బాగుపరచడానికి ఉద్దేశించబడింది. తాను ఉత్తరోత్తరా దీనికి మరికొన్ని విధులు సంక్రమించాయి: అరువు, కొనుగోలు పద్ధతిమీద చిన్న పరిశ్రమలకి యంత్రాల సప్లయి అమ్మకం వ్యవహారాలు పరిశోధన, పారిశ్రామిక వాడల ఏర్పాటు ప్రభుత్వ శాఖలనుంచిఆర్డర్లు సంపాదించడం ఉత్పత్తి-శిక్షణ పథకాలు రెండు నమూనా పథకాలు అమలు జరపడం; యీ పనంతా అయిదు ప్రధానమైన శాఖలు నిర్వహిస్తున్నాయి.

1957 డిసెంబరునుంచి ప్రభుత్వం కొనేటటువంటి స్టోరు వస్తువుల కార్యక్రమం ప్రకారం వివిధ రకాల వస్తువుల్ని నాలుగు ముఖ్యవర్గాలుగా విభజించారు. మొదటదాంట్లో కేవలమూ పెద్ద పరిశ్రమలలో ఉత్పత్తి అయ్యేవి మాత్రమే రెండోదాంట్లో-యీ వస్తువుల సహజ గుణం రీత్యా పెద్ద కంపెనీల ద్వారానే సమకూరగలి. కాని వీటిలో చిన్నచిన్న వస్తువులు భాగాలు మాత్రం చిన్న తరహా పరిశ్రమల నుంచి సప్లయిచేయవచ్చు; మూడో వర్గంలో పెద్ద తరహావిగాని, చిన్న తరహావిగాని ఏ పరిశ్రమలైనా సప్లయి చేయగలిగిన మిగతా వస్తువులు ఇక నాలుగోదాంట్లో కేవలమున్నూ చిన్న తరహా పరిశ్రమలు సప్లయి చేయగల వస్తువులు మాత్రమే వుంటాయి.

మార్కెటింగుశాఖ ప్రచారం, సంచార శకటాలద్వారా అమ్మకం, ఎగుమతులు మొదలైన విషయాలలో సహాయపడుతుంది.

అరువు, కొనుగోలుశాఖ సులభమైన వాయిదా మొత్తాలలో చిన్న పరిశ్రమలలో యంత్రాలు సప్లయిచేయిస్తుంది. 1998 మార్చి ఆఖరు వరకున్నూ యీ శాఖ మొత్తం రూ. 3.4 కోట్ల విలువచేసే 4175 యంత్రాల కోసం వచ్చిన 1193 దరఖాస్తులు ఆమోదించింది. అదేతేదీకి యీ శాఖ మొత్తం రూ. 1.85 కోట్లు ఖరీదుచేసే 1958 యంత్రాలకి ఆర్డర్లు వేసింది అయా పార్టీలకి రూ. 0.8 కోట్లువిలువ చేసే 978 యంత్రాలు సరఫరా చేసింది.

దేశం వివిధ ప్రాంతాలలో సుమారు నూరుపరిశ్రమల వాడలు ఏర్పరచాలని సంకల్పం. ఇందులో రెంటినినిర్మించే బాధ్యత యీ కార్పొరేషనుకు విడిచిపెట్టారు.

1957 అక్టోబరులో ఏర్పాటైనకార్యక్రమాలశాఖ ఉత్పత్తి-శిక్షణసమూనా పథకాలు రెంటినీ అమలుజరపడానికి నిర్దేశించబడింది. ఒకటి, ఢిల్లీదగ్గరి ఓఖ్లాలోనూ, రెండవది రాజ్‌కోటలోనూ.

స్థానిక సంస్థలద్వారా సులభంగా వ్యవహారం కొంతవరకు నిర్వహించేందుకు గాను 1957 ఏప్రిల్ నుంచి మద్రాసు, కలకత్తా, బొంబాయి, ఢిల్లీ నగరాలలో నాలుగు అనుబంధ కార్పొరేషన్లు పనిచేయడం ఆరంభమైంది. వీటిలో ఒక్కొక్కదానికి అనుమతించిన మూలధనం రూ. 10 లక్షలు, చెల్లించింది రూ. 2 5 లక్షలు.

ఈ కార్పొరేషను వివిధ కార్యకలాపాలకు గ్రాంటులద్వారానూ, ఋణాల రూపంలోనూ ప్రభుత్వ ధనసహాయం వుంది.

రాష్ట్రంలో వివిధ ఉత్పత్తులు

గత జులై మాసం వివరాలు

హైదరాబాద్, అక్టోబర్ 4

1959 జులైలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పాక్షిక సంస్థలు 2610 వేల పౌండ్ల నూలు ఉత్పత్తి చేశాయి. 2744 టన్నుల జనపవార ఉత్పత్తి అయినది మరికొన్నిఉత్పత్తుల వివరాలు:- రాయాన్ నూలు 345 వేల పౌన్లు 176 టన్నుల ఎముకల ఎరువు 2045 టన్నుల రసాయనిక ఎరువులు, 853 వేల క్యూబిక్ అడుగుల ఆక్సిజన్, 47 టన్నుల స్టార్చ్, 2459 గోనుల అగ్గిపెట్టెలు, 35 టన్నుల సబ్బు, 1737 టన్నుల ఆస్బెస్టాస్ సిమెంట్, 160 టన్నుల గాజు, 48065టన్నుల సిమెంటు, 188 వేల టన్నుల బొగ్గు, 2240 టన్నుల శాగితం, 695 టన్నుల పనస్పతి, 5156 లక్షల సిగరెట్లు 410 వేల మణుగుల ఉప్పు

.....

హిందీ ప్రచారసభవారు ఆగస్టులో జరిపిన పరీక్షల ఫలితాలుస్థానిక పత్రికల్లో అక్టోబరు 6 వ తేదీనుండి ప్రచురితమౌతాయని పరీక్షార్థులు గ్రహిస్తున్నారు.

నేపాల్‌పై చైనా దాడి చేయదు

చేస్తే ఎదిరించి పోరాడి తీరుతామని శ్రీబి.పి. కొయిరాలా ప్రకటన

ఖాట్మండు, అక్టో 4

నేపాల్, చైనా దేశాలమధ్యగల ఒప్పందంలో తగినన్ని రక్షణలు ఉన్నందున చైనా నేపాల్‌పై దాడి జరుపుతుందన్న సంశయం నేపాల్‌కు లేదని నేడు నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా అన్నారు. ఒకవేళ అలా దాడి జరిగితే నేపాల్ ఎదిర్చి పోరాడుతుందన్నారు.

చైనా ప్రభుత్వం నేపాల్ ఉత్తర సరిహద్దులో టిబెట్‌వైపు కొన్ని సేనల్ని కేంద్రీకరించింది. దీనితో కొంత అలజడి ప్రజల్లో కలిగింది. ప్రజల్లో విశ్వాసం నిమిత్తం నేపాల్ ప్రభుత్వం కూడా ఆ సరిహద్దుకు దళాల్ని పంపుతున్నదని శ్రీ కొయిరాలా చెప్పారు. చైనా ఎలా తన ప్రక్కసేనను నిలిపిందో నేపాల్‌కూడా తన ప్రక్కసేనను నిలిపిందేగాని దీన్ని శత్రుచర్యగా భావించరాదని శ్రీ కొయిరాలా అన్నారు-

అంతే కాక నేపాల్ ఇండియావైపుగల దక్షిణ సరిహద్దులోకూడా మూడో వంతు సేనను నిలిపిందనీ ఇది ఎంత మాత్రమూ శత్రుచర్యకాదని స్పష్టమే ననికూడా శ్రీ కొయిరాలా తెలిపారు. అయితే చైనావలె ఇండియాకూడా సరిహద్దులో సేనను నిలిపిందా అన్న ప్రశ్న కాయన లేదని జవాబిచ్చారు.

చైనా—ఇండియాలు గొప్ప దేశాలు. నాటి సరిహద్దు సమస్యల్ని అవి పరిష్కరించుకోగలవు. నేపాల్ మధ్యవర్తిత్వం నెరపదు అనికూడా అయన చెప్పారు.

ఐక్యరాజ్య సమితిలో టిబెట్ వ్యవహారంపట్ల బాండుంగ్ రాజ్యాలన్నిటితో మాట్లాడి సమైక్య దృక్పథాన్ని సమష్టిగా ప్రదర్శించే విషయం ఆలోచించాలని నేపాల్ తన ప్రతినిధి వర్గాన్ని కోరిందట-

ఐక్-కృశ్చేవ్ చర్చలు ప్రపంచ తివ్రత నడలడానికి తప్పక దోహదపడుతాయనికూడా శ్రీ కొయిరాలా అభిప్రాయం వెల్లడించారు.

ఇండియా-చైనా సరిహద్దులు

నెహ్రూ స్పష్టీకరణ

బొంబాయి, అక్టోబర్ 4: ప్రధాని నెహ్రూ చౌపాటీలో లక్షమంది ప్రజలు హాజరైనబహిరంగసభలో ప్రసంగిస్తూ ఇండియా-చైనా సరిహద్దుల సర్దుబాట్లకు మంతనాలు సాగించ గలమేగాని హిమాలయాల్ని చైనాకు అప్పగించేది లేదన్నారు.

చైనావారు హిమాలయాల్ని దాటి రావాలనుకోడమేగాక మన తంవాకిట తిష్ఠవేయాలనుకుంటున్నారని నెహ్రూ అన్నారు. చైనా బెదిరింపులకు లొంగి సరిహద్దుల్ని వారికి కట్టబెట్టేది లేదనికూడా నెహ్రూ చెప్పారు-శతాబ్దాలుగా భారతదేశ చరిత్రతో, సంస్కృతితో, నాగరకతతో మిడివడిఉన్న హిమాలయాల్ని ఎలా ఎందుకు వదులుకోవాలని ఆయన ప్రశ్నిస్తూ చైనాతో ఇలా వివాదం సంభవించినందుకు విచారం వెల్లడించారు. రెండువేల సంవత్సరాలుగా ఇండియా, చైనాలు తమ సంస్కృతిని ఆగ్నేయాసియాలో విస్తరిస్తున్నా